# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 11-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:180 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తండ్రి అయిన వరుణ్ తేజ్...

మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, ఆయన సతీమణి, నటి లావణ్య త్రిపాఠి తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే మెగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.






## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

- భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఎన్నిక
- శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- రాధాకృష్ణన్ పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్ష
- ఆయన అపార అనుభవం దేశానికి ఉపయోగపడుతుందని విశ్వాసం

న్యూఢిల్లీ,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.రాధాకృష్ణన్ పదవీకాలం విజయవంతంగా, సంతృప్తికరంగా, విశిష్టంగా సాగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. దేశ ప్రగతి, శ్రేయస్సును ముందుకు తీసుకెళుతూ, మన గొప్ప దేశానికి సేవ చేసేందుకు ఆయన పదవీకాలం అంకితమవుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం

# కృషి చేయాలి...

### - ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదు

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం సర్వే చేయిస్తున్నాం..
- కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నాం
- అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉపఎన్నిక ఉంటుందన్న కేటీఆర్
- మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయన్న కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం
- ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సర్వే చేయిస్తున్నామని, ఈ నియోజకవర్గంలో పరిస్థితి బాగుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉప ఎన్నిక ఉంటుందని చెప్పారు.మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లడం లేదని, కానీ పేదల బస్తీలకు వెళ్లి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## పాత స్టాక్ ధరలపై కేంద్రం కీలక నిర్ణయం

- పాత స్టాక్‌పై కొత్త ఎమ్మార్పీ ముద్రణకు కంపెనీలకు ప్రభుత్వ అనుమతి
- డిసెంబర్ వరకు పాత ప్యాకేజింగ్ వాడుకునేందుకు వెసులుబాటు
- రూ. 2,000 కోట్ల ప్యాకేజింగ్ మెటీరియల్ వృధాను అరికట్టేందుకే ఈ నిర్ణయం
- చాక్లెట్లు, సబ్బులు, టూత్‌పేస్ట్ సహా పలు వస్తువులపై తగ్గిన జీఎస్టీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ఇటీవల చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో వినియోగదారులకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్లో ఇప్పటికే ఉన్న, విక్రయం కాని పాత నిల్వలపై సవరించిన గరిష్ట చిల్లర ధరను (ఎమ్మార్పీ) ముద్రించుకునేందుకు కంపెనీలకు అనుమతినిచ్చింది. అంతేకాకుండా, పాత ప్యాకేజింగ్ మెటీరియల్‌ను ఈ ఏడాది డిసెంబర్ వరకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.



## పారిస్‌లో దారుణం

- పలు మసీదుల వద్ద తొమ్మిది పంది తలల లభ్యం
- ఇస్లామోఫోబియా చర్యగా ఖండించిన ముస్లిం నేతలు
- ఈ ఏడాది తొలి ఐదు నెలల్లో 75 శాతం పెరిగిన ముస్లిం వ్యతిరేక ఘటనలు

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ వారం కొన్ని మసీదుల వెలుపల మాక్రాన్ పేరుతో తొమ్మిది పంది తలలను కనుగొనడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలను ముస్లిం సమాజంపై ద్వేషంతో కూడిన దాడిగా స్థానిక నేతలు తీవ్రంగా ఖండించారు. 2023 అక్టోబర్‌లో గాజా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఫ్రాన్స్‌లో ముస్లిం వ్యతిరేక దాడులు గణనీయంగా పెరిగాయని ఈ సంఘటనలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

# రక్షణ శాఖ భూములు ఇవ్వండి..

### మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణంపై చర్చ

- రాజీవ్ రహదారి విస్తరణకు 83 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన సీఎం
- తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అంశంపైనా ప్రస్తావన
- హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్: రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్: రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఈరోజు ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమై, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు.మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు.





## ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యం

- రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ
- దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'.. ఈసీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే%-%ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది.



## నిజామాబాద్ జిల్లాలో అనుమానిత ఉగ్రవాది అరెస్టు

- అరెస్టు చేసిన ఎన్ఐఏ అధికారులు
- ఐసిస్‌తో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో హుజైఫా అరెస్టు
- పీటీ వారెంటుపై ఢిల్లీకి తరలింపు

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో అనుమానిత ఉగ్రవాదిని ఎన్.ఐ.ఏ అధికారులు అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. స్థానిక పోలీసుల సహకారంతో బుధవారం తెల్లవారుజామున బోధన్ పట్టణంలో ఎన్.ఐ.ఏ, పటియాలా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## నేడు, రేపు కోస్తా జిల్లాలలో వర్షాలు

- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, ద్రోణి
- నాలుగు రోజుల పాటు పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాల సూచన
- అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరిక

అమరావతి,సెప్టెంబర్10,(నిజం చెప్తుతాం)



బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, అలాగే కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తమిళనాడు మీదుగా కొనసాగుతున్న ద్రోణి కారణంగా రాష్ట్రంలోని కోస్తా జిల్లాల్లో రాబోయే నాలుగు రోజుల పాటు పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి..

- మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని అంటూ డీకే శివకుమార్ ఆగ్రహం
- ఢిల్లీ వెళ్లి మేకెదాటు, మహదాయి అనుమతులు తేండంటూ సవాల్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆరోపణ



కర్ణాటకలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ప్రజలను విడదీసి, మత విద్వేషాలతో చిచ్చు పెట్టడమే బీజేపీ నేతల పని అని, వారికి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అనుమతులు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక అంతే ఘాటుగా బదులిచ్చారు. మీడియాతో మాట్లాడిన శివకుమార్, బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు."బీజేపీ నేతలు రాజకీయాలు చేయడం తప్ప ఇంకేం చేస్తారు? మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం వారికి అలవాటుగా మారింది.

## భారత విద్యార్థులకు కెనడా భారీ షాక్

- పదేళ్ల గరిష్టానికి చేరిన వీసా తిరస్కరణలు
- కఠినంగా మారిన నిబంధనలు.. రెట్టింపైన ఆర్థిక హామీ
- కెనడా స్థానంలో జర్మనీకి పెరుగుతున్న ఆదరణ

విదేశాల్లో ఉన్నత విద్య అనగానే చాలా మందికి గుర్తొచ్చే దేశాల్లో కెనడా ఒకటి. అయితే, ఇప్పుడు ఆ దేశం భారత విద్యార్థులకు భారీ షాక్ ఇస్తోంది. ఈ ఏడాది భారత విద్యార్థులు చేసుకున్న స్టూడెంట్ వీసా దరఖాస్తుల్లో 80 శాతం వరకు తిరస్కరించారు. కెనడా ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ (ఐఆర్‌సీసీ) నివేదిక ప్రకారం గత పదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వీసాలు తిరస్కరణకు గురవడం ఇదే మొదటిసారి.

# గొలనుకొండ కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం ) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గొలనుకొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మరియు కో-కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు.ఈ సమావేశంలో గ్రామశాఖ నూతన కమిటీలో అధ్యక్షునిగా కట్కూరి బాలస్వామి,ఉపాధ్యక్షునిగా కట్కూరి రాములు,ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఆంజనేయులు,కోశాధికారిగా కట్కూరి శివకుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు,ఇది మన గౌరవం మన ఐక్యత,మన భవిష్యత్తు.మన పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు.వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా,మన సంస్కృతికి ప్రతీక.కాలం మారినా మన విలువలు,మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదనీ,సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలని అన్నారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్,నిడిగొండ ఆంజనేయులు,గంగాధరి కిరణ్ కుమార్,కట్కూరి రామస్వామి,కట్కూరి యాదగిరి,కట్కూరి బిక్షపతి,తీగుళ్ల బాలయ్య,కట్కూరి ఎల్లయ్య,కట్కూరి చిన్న యాదగిరి,కట్కూరి నరసయ్య,కట్కూరి సత్యనారాయణ,కట్కూరి పెద్ద బాలరాజ్,కట్కూరి చిన్న బాలయ్య,కట్కూరి ఇస్తారి,కట్కూరి స్వామి,కట్కూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

**- పందెం సుఖేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో 50,000 ఆర్థిక సహాయం**

**- బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన పందెం**

**- మానవత్వాన్ని చాటుకున్న ఏదుల గ్రామస్తులు**





హైదరాబాద్ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రానికి చెందిన కోడిగంటి విహాన తండ్రి రంజిత్ కుమార్ కూతురుకి మిటోకాండ్రియా వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ అంకురా హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది,ఆ చికిత్స కి 18 లక్షల నుండి 20 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని బాధిత కుటుంబం పందెం సుఖేందర్ రెడ్డి కి తెలుపగా మానవత దృక్పథంతో ఆ కుటుంబానికి ఆ పాపకు అండగా నిలవాలని పెద్ద మనసుతో 50 వేల రూపాయలు తక్షణమే బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు మేము మా వంతు సహాయం చేస్తామని ముందుకు వచ్చారు.మొగిలి మశన్న-5,000/-పందెం సుఖేందర్ రెడ్డి -50,000/-,గువ్వల ఉషన్ -10,000/-,కాటామోని పరుశరామ్ -6,000/-,జనంపల్లి కుర్మారెడ్డి -5,000/-,దాసరి జానకిరాముడు -2,500/-, ఇలా ప్రతి ఒక్కరూ ఆ కుటుంబానికి సహాయం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఆ కుటుంబానికి మొత్తం 76 వేల రూపాయలు అందజేయడం జరిగింది.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలోని రైల్వే గేటు దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని తన పంట పొలాలను కాపాడుకునేందుకు విసునూరు దొరలను,గుండాలకు ఎదురొడ్డి కొంగు నడుము చుట్టి కొడవలి చేత భూని శివంగిలా తిరగబడ్డారు.ఆమె వీరోచిత పోరాటం తెలంగాణ మట్టిని రగిలించింది.బానిస బతుకులు వద్దంటూ రైతాంగ పోరాటం నేర్పిన నారీమణిగా చరిత్రలో చిరస్మరణీయురాలిగా నిలిచారని కొనియాడారు.అలాగే నాటి తెలంగాణ సాయుధ పోరాటం మాదిరిగానే నేడు మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని దించేంతవరకు పోరాటాలు కొనసాగించాలని పౌల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,మండల కార్యదర్శి గ్యార అశోక్,రైతు సంఘం మండల కార్యదర్శి పిక్క గణేష్,నాయకులు చౌడబోయిన అంజయ్య,దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోదాముకు కట్టుదిట్టమైన భద్రత

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)బుధవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే బుధవారం నాడు ఈవీఎం గోదాంలోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, నాగేంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి శంకర్, కాంగ్రెస్ నుంచి త్రినాథ్, సిపిఎం నుంచి పరమేశ్వర్ చారి, బీజేపీ నుంచి కుమారస్వామి, బీ ఆర్ ఎస్ నుంచి జమీల్, ఇతర

# షారాజీపేటలో సి.డి.ఎఫ్.డి వార్షిక సైన్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని షారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు సెంటర్ ఫర్ డి.ఎం.ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ వారి ఆధ్వర్యంలో వార్షిక సైన్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది.ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,సైన్స్ పై ఆసక్తి గలవారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.రోజంతా సాగిన ఈ కార్యక్రమంలో జనరల్ సైన్స్ ప్రాముఖ్యత,నోబెల్ బహుమతుల విశిష్టత,జన్యు పరిశోధన,డయాగ్నస్టిక్స్‌లో తాజా పురోగతులు వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారు.క్విజ్ పోటీలు,సైన్స్ ప్రదర్శనలు,లైవ్ డెమోలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని సి.డి.ఎఫ్.డి అధికారిక భాషా అమలు కమిటీ సమర్థవంతంగా నిర్వహించింది.ఇందులో శాస్త్రవేత్తలు వి.కే.మిశ్రా, సిహెచ్.వి గౌడ్,బి.యేసుదాసు, ఎమ్మెస్.రావు,ఎం.శ్రీనివాసులు,డాక్టర్ అమోఘ్ కులకర్ణి,ఎం.వి. సుకన్య,ఎన్.పునిత,వి.సంతోషి దీపిక, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**- మానవ తప్పిదం, అత్యాశ వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయి**

**- సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**- సైబర్ వారియర్స్ పోలీసులకు "టీ షర్ట్స్" అందజేసిన ఎస్పీ**

**- సైబర్ పోలీసు వారియర్స్ తో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)బుధవారం వారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్., గారు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్టేషన్లలో పనిచేస్తున్న సైబర్ పోలీసు వారియర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలును నివారించడం మరియు చేదించడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ పోలీసు వారియర్స్ కు "టీ షర్టులు" అందజేశారు.ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ..... సైబర్ వారియర్స్ గా చేస్తున్న వారి అనుభవాలు పనితీరు గురించి తెలుసుకున్నారు. "ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం" కావున సైబర్ వారియర్స్ రెగ్యులర్గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించాలి. అలాగే జిల్లా సైబర్ సెల్ తో సమన్వయం తో పని చేస్తూ సోషల్ మీడియాలో అనుమాదస్పద కంటెంట్ పై నిఘా ఉంచడం, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను కూడా సమర్థవంతంగా చేయాలి. సైబర్ వారియర్స్ తమ బాధ్యతను నైతికంగా, చట్టబద్ధంగా నిర్వహించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, మహేశ్వరరావు, సైబర్ క్రైమ్ ఎస్పై, రవి ప్రకాష్, డిసిఆర్బి ఎస్పై, తిరుపతిరెడ్డి,మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత.



తుర్కపల్లి, సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) : మండల లోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన మోరా సత్తయ్య కొంత కాలం నుండి అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల మరణించడంతో అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రాగుల రామచంద్రయ్య వారికి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ




రామగుండం సెప్టెంబర్ 10, (నిజం న్యూస్) అదనపు కలెక్టర్ డి.వేణుతెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో..నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా..అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి,భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని,ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో..జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,రజక సంఘ నాయకులు,జిల్లా అధికారులు,బి.సి.కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలి

**- సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 10 (నిజం న్యూస్) మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో బుధవారం నాడు చాకలిఐలమ్మ 40.వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి బొడ్డుపల్లి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మండల పార్టీ కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చిందని నిజాం నవాబుల నిరంకుశ పాలనకు విసునూర్ దేశముకు రాపాక రామచంద్ర రెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నడుం బిగించిందన్నారు తన పంటను కాపాడుకునేందుకు దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకులతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీర్తి బావుండగా నిలిచింది అన్నారు పండిన పంటను దోచుకోవడానికి నిజాం నవాబులు దేశ్ము గుండాలు చేసిన కుట్రలను తిప్పికొట్టింది ఐలమ్మ పోరాట స్ఫూర్తి గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించింది ఎట్టి చాకిరి వ్యతిరేకంగా పల్లెలన్నీ నిజాం నవాబు విసునూర్ రజాకారులమూకలపై తిరుగుబాటు ఎగురవేసి వీర వనిత అన్నారు సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలను రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాటాలు నిర్వహించాలని రామ్మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాకయ్య బ్రహ్మం మల్లయ్య అప్పయ్య శ్రీను మధు లింగన్న తిరుపతయ్య దుడ్డేలామల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 11 న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహణ...జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

రామగుండం సెప్టెంబర్ 10,( నిజం న్యూస్) సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. నిర్వహించడం జరుగుతుందని,జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.మండల స్థాయిలో జరిగిన టీ.ఎల్.ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన 10 మంది ఉపాధ్యాయులు (ప్రతి మండలానికి 10 మంది)జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 140 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టీ.ఎల్.ఎం మేళ లో పాల్గొనాలని,జిల్లా స్థాయిలో 8 టీ.ఎల్.ఎం లను ఎంపిక చేసి,రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో.. ఎంపికైన ప్రతి ఉపాధ్యాయులు ఒక టీ.ఎల్.ఎం ను మాత్రమే ప్రదర్శనకు తీసుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ కి ఘన స్వాగతం




జడ్చర్ల సెప్టెంబర్ 10, (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లా విచ్చేస్తున్న సందర్భంగా బండారి శాంతి కుమార్ కి మున్సిపాలిటీ ఫ్లైఓవర్ దగ్గర బిజెపి నాయకులు కార్యకర్తలు గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలకడం జరిగింది. బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఏఐటియుసి లో చేరిన ఓసిపి 5 ఈ.పి.పిట్టర్ దామోదర్



రామగుండం సెప్టెంబర్ 10, (నిజం న్యూస్)కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యసింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని,ఓసిపి 5 లో ఈ.పి.పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న తాటికొండ దామోదర్ ఏఐటియుసి లో చేరారు.మంగళవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఓసిపి 5 ఎఐటియుసి కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో..సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై దామోదర్ కు ఏఐటియుసి కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని,కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతో మంది నాయకులు తమ ప్రాణాలను, కుటుంబాలను త్యాగం చేశారని,వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని నేడు సింగరేణి లో గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడం జరుగుతుందని ఆయన అన్నారు.ఏఐటియుసి ఆర్జీ వన్ సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా,నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను,ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్,బోగ సతీష్ బాబు,ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్,సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో ఓంకార్ గారి పాత్ర కీలకం

**- తొర్రూర్‌లో రాష్ట్ర సదస్సు**

**- నర్సంపేటలో కరపత్రాల ఆవిష్కరణ**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 10(నిజం న్యూస్)వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి పాత్ర ఎంతో కీలకమైందని ఎంసిపిఐ (యు) నాయకులు పేర్కొన్నారు. ఈనెల 12న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో "ఓంకార్ గారి తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్ర" అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరుగనున్నట్లు ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ప్రకటించారు.ఈ సందర్భంగా వారు నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్‌లో కార్యకర్తలతో కలిసి సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన వారు, దేశ్‌ముఖ్‌ల ఆగడాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఓంకార్ గారి నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాట దళాలు, ఆదివాసులతో కలసి ఉద్యమాన్ని ఉధృతం చేశారని గుర్తు చేశారు. అడవులపై ఆదివాసులకే హక్కులు కల్పించాలని, వారికి సంపూర్ణ స్వయంపాలన అధికారాలు ఉండాలనే డిమాండ్‌ను గట్టిగా నినదించారన్నారు.అలాగే ఫారెస్ట్ అధికారులు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కోయ ప్రజలను ఏకం చేయడంలో ఓంకార్ గారు కీలక భూమిక పోషించారని తెలిపారు. ఆ స్ఫూర్తితో జరుగుతున్న ఆయన శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వార్షికోత్సవాల్లో నేటి తరం యువత విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు మోటం సురేష్, బండారి లావణ్య, ధర్మారం వెంకన్న, పిట్టల సుశీల, కందికట్ల దేవమ్మ, గడ్డం నిర్మల, సర్వర్ బి, మాదాసి రజిత, జన్ను నీల, పల్లెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీజేపీ ఘన నివాళి

**- నర్సంపేట పట్టణంలో పూలమాల వేసి స్మరణ**

**- భూమి- వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత బీజేపీ నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 10(నిజం న్యూస్)తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.నాయకులు మాట్లాడుతూ లి"భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక"లిగా చాకలి ఐలమ్మ గారి త్యాగం నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె పోరాటమే తెలంగాణ ఆత్మగౌరవానికి నాంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు గాదగోని అనిల్, గోలి యుగేందర్, బచ్చు వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు సమ్మయ్య, పోనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటీ రాజ్ కుమార్, పట్టణ కార్యదర్శి చేను నరేష్, కోశాధికారి తవటం నిశాంత్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి లో చేరిన,సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు



రామగుండం సెప్టెంబర్ 10, (నిజం న్యూస్) కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో..పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులు ఏఐటియుసి లో చేరారు.బుధవారం ఏఐటియుసి ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి ఆద్వర్యంలో..జరిగిన చేరికల కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్,మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం లు పాల్గొని వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ, సింగరేణి లో..ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని,కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు.కొన్ని యూనియన్ లు,మా వ్యతిరేకులు ఏఐటియుసి కార్మికుల కు చేసిన,సేవలను ఓర్వలేక మారుపేర్లు,విజిలెన్స్ కేసుల బాధితుల సమస్య ను అడ్డం పెట్టుకొని, ఏఐటియుసి ఆఫీస్ ముందు ధర్నాలు చేయించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు.కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వ యూనియన్ లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై, అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఎఐటియుసి లో చేరిన ఉద్యోగులను వారు అభినందించారు. ఏఐటియుసి లో చేరిన వారిలో..ఎలక్ట్రీషియన్ లు రవి కుమార్,మాతంగి రాంచందర్, శ్యాంసుందర్,శ్రీనివాస రెడ్డి, రమేశ్,రాజనర్స్,ఫిట్టర్ లు హుస్సేన్ ఇస్మాయిల్,కత్తెరసాల, వెల్డర్ లు సాయి, చరణ్,టి.శ్రీనివాస్,జనరల్ అసిస్టెంట్ ఏ.అంజయ్య లు ఉన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి నాయకులు దొంత సాయన్న, బి.శ్రీరాములు,గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్,ఊరడి అంజయ్య,నక్క రాజాలు,దాసరి శ్రీనివాస్,అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం పనులను పరిశీలన్న చైతన్య మహేందర్ రెడ్డి



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం ) ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న నూతన గోదాం నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అధికారుల సమక్షంలో పరిశీలించారు.పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,ఇంజినీర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల

# సమస్య తక్షణమే పరిష్కరించాలి..




రామగుండం సెప్టెంబర్ 10,( నిజం న్యూస్) మారుపేర్ల సమస్య పరిష్కారం కేవలం ప్రభుత్వ నిర్ణయం అన్నారు.కాబట్టి తక్షణమే సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడాలి. కాలయాపన ఇక బందు పెట్టకండి.. తేదీ:10.09.2025 రోజున,గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సింగరేణి కార్మికుల పిల్లలు మాట్లాడుతూ... జరిగినటువంటి సమావేశంలో..సింగరేణి లో గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ కార్యాలయానికి మారుపేర్ల పరిష్కారంపై అడగడానికి, ప్రశ్నించడానికి,మా బాధలు మొరపెట్టుకొని వేడుకోనీ విజ్ఞప్తి చేయడానికి వెళ్ళాం. మాకు సరైన సమాధానం చెప్పకుండా,సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మారుపేర్ల విజిలెన్స్ మార్పు వెంటనే చేస్తాం.మమ్మల్ని నమ్మండి,మాకు ఓట్లు వేయండి లేకపోతే రాజీనామా చేస్తాం.మాది ఎర్రజెండా మేము మాట మీద నిలపడతాం..అని గొప్ప,గొప్ప మాటలు చెప్పిన సీతారామయ్య మాట తప్పినారు.సమస్య పరిష్కారం పై మేము గోదావరిఖనిలో ఉన్నటువంటి ఏఐటీయూసీ భాస్కర భవన్ ముట్టడి చేస్తే,మేము బయట గేటు ముందు ఉంటే..తాను ఏమో..లోన ప్రెస్ మీట్ లు పెట్టి,సింగరేణిలో.. రాజకియ జోక్యం జరుగుతుంది అని, ఒకపక్క అంటాడు. మరోపక్క మేము వెళ్లి అడిగితే మా పరిధి కాదు..ఇది ప్రభుత్వం చేయాల్సిన పని అని సమాధానం చెప్తున్నారు.ఇది రెండు నాలుకల దోరణి కాదా.. చెప్తూనే..వస్తుంది.ఇది ప్రభుత్వం పాలిసీకి సంబంధించినది.అయ్యా సీతారామయ్య, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామని అంటున్న కూడా.. ప్రభుత్వం సహాయం తీసుకోకుండా,ఇటీ మారు పేర్లు మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య ఎలా పరిష్కారిస్తారు అని, దీనికి సమాధానం మిమ్మల్ని కార్మికులందరూ కూడా అడుగుతున్నారు.ఇటి ప్రెస్ మీట్ లో..లక్క శ్రావణ్ గౌడ్,జక్కు శ్రావణ్,పార్థపల్లి హరీష్,వంగ సంతోష్, సందీప్,ఇంచంపల్లి ఓం ప్రకాష్,డిష్ బాబు,పుట్ట సత్యం,సంతోష్, వంశీ,ధనాడ రాజు, మోతుక్కూరి రవికుమార్, తదితరులు మారుపేర్ల కార్మికుల పిల్లలు,ప్రెస్ మీట్ లో.. పాల్గొన్నారు.

# రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ వర్ధంతి

**- ముఖ్య అతిథిగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**

**- చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్**




తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 10(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొర్రూరు మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిమ్మల సోమయ్య మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ అగ్రగామి యోధురాలు,ఆమె జీవితం విప్లవ కాంతితో నిండిపోయింది అని అన్నారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, వ్యవసాయం చేస్తూనే దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గళమెత్తారని గుర్తు చేశారు.ఈ భూమి నాది,పంట నాది,దొర ఎవడు తీసుకెళ్లడానికి..? అని గుండెజ్వాలగా రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ ఇల్లు పాలకుర్తిలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.భర్త, కుమారులు జైలు పాలైనా వెనక్కి తగ్గకుండా కుటుంబాన్ని మొత్తం ఉద్యమానికి అంకితం చేసిన మహనీయురాలు అని కొనియాడారు.పాలకుర్తిలో ఐలమ్మను బాలనాగమ్మ గా పిలిచేవారని, 1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించినా పోరాట స్ఫూర్తి, ఆత్మస్థైర్యం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల కార్యదర్శి పొడగంటి శేఖర్,పట్టణ కార్యదర్శి చింతల రాజు,పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్,జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,రాపోలు సుదర్శనం,మచ్చ యాకయ్య,మండల నాయకులు మడిపెద్ది కార్తీక్,ప్రవీణ్,మచ్చ దేవేందర్,ఓరుగంటి సాగర్,శ్రీను,కృష్ణ, నాగరాజు,సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు,పూర్ణ రామచందర్,ఉపేందర్,నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్**



తొర్రూరు సెప్టెంబర్ 10(నిజం చెప్పుతాం)తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో 11- 09- 2025 గురువారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యవర్గం %డ% గ్రామ శాఖ కార్యదర్శుల, సహాయ కార్యదర్శిల, మండల సమితి సభ్యుల సమావేశం లయన్స్ క్లబ్ భవన్ ఉదయం 10:00 గం"లకు కలదు. ఈ సమావేశ ప్రాముఖ్యతను గమనించి సభ్యులందరూ హాజరు కాగలరు ఈ యొక్క సమావేశం మొదటిసారిగా మహాసభలో అనంతరం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని గణపురం లక్ష్మణ్ సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి పేర్కొన్నారు మండల కౌన్సిల్ సభ్యులు పాల్గొని 11 నుంచి 17 వరకు జరుగు తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాలను జయప్రదం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీని ఆశీర్వదించాలని ఈ యొక్క కౌన్సిల్ సమావేశం ఉపయోగపడుతుందని తప్పనిసరిగా మండల కౌన్సిల్ సభ్యులు హాజరుకావాలని వారు కోరారు.

# ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈగల్, నార్కోటిక్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి**

**-భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**




వలిగొండ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలించాలని నిరసన వ్యక్తం చేశారు. చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నేతలు ప్రశ్నించారు. ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటు అని, డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. విద్యార్థులకు, యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను, చెడు అలవాట్లను విడనాడాలని, అందుకే భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్-స్టార్ట్ స్పోర్ట్స్ అనే కార్యక్రమంతో ముందుకెళ్లాలని పిలుపునిస్తున్నామని అన్నారు. అదే విధంగా అతి తక్కువ సమయంలో యువకులను లోబరచుకొని, యువతను నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గురవుతుందని, వీటిపట్ల కఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలనలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో అనుమతి లేని కెమికల్, ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్యతను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీలించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సహాయ కార్యదర్శి గుండెగాని నాగరాజు, సాయి, రేవంత్, పోలపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలోని కాటమయ్య నగర్‌లో బుధవారం చాకలి ఐలమ్మ 45వ వర్ధంతి సందర్భంగా ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు ఐలీ చంద్రకళ,మోరిగాడి స్వరూప లు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని,విద్య,ఉద్యోగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు నెలకు ₹2500 పెన్షన్‌ను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకులు మోరిగాడి అనిత,మంజుల,భాగ్యమ్మ,అంజమ్మ,సువర్ణ,ప్రమీల,పద్మ,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన ఎంపీడీవో



తుర్కపల్లి ,సెప్టెంబర్10(నిజం చెపుతాం) : జడ్పిటిసి ,ఎంపీటీసీల ఎలక్షన్లో 2025 కు సంబంధించి తుర్కపల్లి మండలంలోని ఎన్నికల నిర్వహణకై ఫైనల్ ఓటర్ జాబితాను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి బుధవారం విడుదల చేశారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13,846,మహిళలు 14,131 మంది ఉన్నారని, తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దంతూరి వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ జె. వినోద్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, ప్రసన్న పాల్గొన్నారు.

## దొరల గడీలను కూల్చిన వీరనారి చాకలి ఐలమ్మ

### -తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను స్మరించుకుందాం-సిపిఐ



వలిగొండ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లంకి మహేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి, సల్వాద్రి రవీందర్ పట్టణ కార్యదర్శి సంయుక్తంగా మాట్లాడుతూ నైజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల, రాజకార్ల, పటేల్, పట్వారీల, పెత్తనాన్ని దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి కాల్మోక్తబాంచన్ దొర అన్న చేతులే బందూకులు చేత బట్టి భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల, పటేల్ పట్వారీల, గుండెల్లో రైలు పరుగెత్తించిన వీరనారి చాకలి ఐలమ్మ కమ్యూనిస్టు పార్టీ యోధురాలు, కుల, మతాలకు అతీతంగా మట్టి మనుషుల కోసం పోరాడి విజయం సాధించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూస్తున్న నైజాం వారసులైన నేటి మతోన్మాదులకు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బుద్ధి చెప్పుదాం చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని మతవాదుల నుంచి కాపాడుకుందాం. భవిష్యత్ తరానికి చరిత్రను అందిద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు పోలపాక యాదయ్య, బొడిగే సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహ చారి, గుండెగాని నాగరాజు, కనకబోయిన ఆంజనేయులు, అర్జున్, చిలకమర్రి నర్సమ్మ, పాండల నరసమ్మ, జోర్కు యాదమ్మ, పాక ఐలమ్మ, యాట భూదేవమ్మ, నీరుడు లక్ష్మమ్మ, జోగుల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయిలయ్య

### -లబ్ధిదారు కుటుంబానికి పట్టు వస్త్రాలు, పొట్టేలు బహుకరణ



రాజపేట,సెప్టెంబర్10(నిజం చెపుతాం)ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో తొలి ఇంటిని అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి బుధవారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారు సుంకరి అనసూర్య, గోపాల్ కు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి విడతల వారిగా డబ్బులు మంజూరవడంతో ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. బూరుగుపల్లి గ్రామంలో తొలి ఇంటిని పూర్తిచేసిన అనసూర్య, గోపాల్ దంపతులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి, గొర్రె పొట్టేలును బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరవ్వగా ఇల్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా విడతలవారీగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం నిరుపేదలని విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి పేద కుటుంబాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాలని లక్ష్యంతో ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, బాలరాజు బాలరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్ల మహేష్, కేదారి గౌడ్, బల్ల శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నయ్య,యాకూబ్ రెడ్డి, వెంకటేష్,ఐరేని నవీన్,బసవరాజ్ గౌడ్ మరియు ఎంపీడీవో నాగవేణి, తహసిల్దార్ అనిత, సీఐ శంకర్ గౌడ్ ఎంపీఓ కిషన్, హౌసింగ్ ఏఈ , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

### - వర్ధంతి సందర్బంగా నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి మచ్చేందర్ రజక సంఘం అధ్యక్షులు అంబోజు నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలోకారోబార్ నోముల స్వామి రజక సంఘం ఉపాధ్యక్షులు అంబోజు నర్సయ్య కార్యదర్శి అంబోజు మచ్చగిరి నాయకులు వెంకటయ్య, నర్సింహా శ్రీనివాస్, స్వామి,శ్రీరాములు, రాములు రామాలచ్చయ్య,బిక్షపతి,చందు క్రియేషన్,తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖలో భారీ అన్న వితరణ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)సెప్టెంబర్ 10:- కాకినాడలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో వినాయక చవితి పండుగ ముగింపుని పురస్కరించుకుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీ ఎత్తున హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్న వితరణ కార్యక్రమానికి ప్రజలు భారీ స్థాయిలో హాజరు కావడం పట్ల దేవాదాయ శాఖ అధికారులు హర్ష వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని ఘన సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్,ఆలేరు కు చెందిన ఎస్ఏ (మ్యాథ్స్) జె.పరమేశ్వరరావు ను ఎంఈఓ ఎర్రలక్ష్మి,ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్,ఉపాధ్యాయ సంఘాల నాయకుల సమక్షంలో శాలువాతో సన్మానించి మెమెంటో,సర్టిఫికేట్ బహూకరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు వై.వెంకట్,కార్యదర్శి ఎండి.సయ్యద్,కార్యవర్గ సభ్యులు జూకంటి అంజయ్య,కుమారస్వామి,వెంకటేష్,రాపోలు మధుసూధన్,సిదేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టి ఏ పి ఆర్ పి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఇతరులతో కలిసి ఘనంగా సన్మానించారు.

## రాజపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



ంరాజపేట,సెప్టెంబర్ 10(నిజంచెపుతాం) చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర నాయకుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం, భూమికోసం భుక్తి కోసం పెత్తందార్ల విధానాలకు విరోచిత పోరాటం చేసిన ఘనత చాకలి ఐలమ్మ దన్నారు. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఐరేని నవీన్,సాధన బోయిన శంకర్, వీరేశం, ఎర్రగోకుల జస్వంత్, గౌటే లక్ష్మణ్, కేదారిగౌడ్, బీరయ్య, సిపిఐ లింగం, రాధమ్మ, ఐరేని పరశురాం, సంగం కుమార్,వరిమడ్ల కనకయ్య, లక్ష్మీనారాయణ, భాస్కర్, స్వామి,సాయి,వంశీ,బిక్షపతి, మహేష్, ప్రశాంత్, కిషోర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టులు మోసపూరితం





### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి జిల్లాలోని పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం,బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం,ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్స్, డ్రగ్ అబ్యూస్ గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఎ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. క ర్యక్రమలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, కళాశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయాలు కొనసాగిస్తాం

### - సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి
### - సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి, పూలతో ఘన నివాళి



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,10( నిజాం న్యూస్)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను సిపిఐ వీరభవన్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పూలదండ వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ నాటి సాయుధ పోరాటంలో ప్రత్యేకమైన పాత్ర చిట్యాల ఐలమ్మది అన్నారు నాడు దొరలను ఎదిరించి పోరాడిన మహిళ యోధురాలు చిట్యాల ఐలమ్మ అన్నారు చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరాలకు ఆదర్శం అన్నారు నేటి మహిళలు చిట్యాల ఐలమ్మ ను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాలి అన్నారు ప్రజా వ్యతిరేక కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాడాలి అన్నారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ మామిండ్ల సాంబలక్ష్మి ఎర్రోజు పద్మ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ నక్క నాగార్జున తండా శ్రీనాథ్ కూరాకుల పాల్ మాలి భద్రమ్మ చిట్టి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం



చందుర్తి,సెప్టెంబర్ 10(నిజం న్యూస్): బుధవారం రోజున చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చందుర్తి మండలకేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ వీర నారి అని తొలి తెలంగాణ రైతు సాయుధ పోరాట యోధురాలని ఆమె తెగువ ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆ రోజుల్లోనే ఒక మహిళ అయి ఉండి ఎందరో పెత్తందారులతో దొరలతో రజాకాలతో పోరాడి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంపిణీ చేశారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రజక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు సుద్దాల నరసయ్య మరియు కోశాధికారి కొడగంటి గంగాధర్, చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి మల్లయ్య, మరియు చందుర్తి గ్రామ శాఖ రజక సంఘం సభ్యులు, యువకులు, చందుర్తి తాజా మాజీ నాయకులు పులి సత్యం, తిప్పని శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, గొట్టే ప్రభాకర్, బత్తుల కమలాకర్, చిర్రం తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బీమా చెక్కులు పంపిణీ..

కాకినాడ, సెప్టెంబర్ 10 (నిజం ప్రతినిధి): జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జనసైనికుల శ్రేయస్సు కోసం జనసేన పార్టీ క్రియశీలక సభ్యులకు ప్రమాద భీమా సౌకర్యం కలిపించారు.. దీనిలో భాగంగా కాకినాడ రూరల్ మండలం రాయుడు పాలెం, తూరంగి ప్రాంతాలకి చెందిన జనసేన పార్టీ క్రియశీలక సభ్యులు ఇటీవల(చిక్కం విష్ణు మూర్తి, గురపల్లి సరస్వతి, పాలేపు మహేష్ వర్మ )వివిధ కారణాల చే ప్రమాదంలో మరణించగా, బుధవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు కేంద్ర జనసేన పార్టీ కార్యాలయ ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు భీమా చెక్కులు అందించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ కార్యక్రమం లో



స్థానికులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం

కాకినాడ, సెప్టెంబర్ 10 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల చేడా.బి.ఇ.వి.ఎల్.నాయుడు అధ్యక్షతన ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వానపల్లి కాటన్ చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల అకడెమిక్ డైరెక్టర్ డా.బి.ఇ.ఎల్.వి.నాయుడు మాట్లాడుతూ సెప్టెంబర్ 10న అంతర్జాతీయంగా ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం (వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే) ను జరుపుకుంటారని,ఈ సంవత్సరం థీమ్ కళంకాన్ని తగ్గించడం మరియు ఆత్మహత్యలను నివారించడానికి బహిరంగ సంభాషణలను ప్రోత్సహించడం గురించి అవగాహన పెంచడంపై దృష్టి పెడుతుందని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆత్మహత్యకు వివిధ కారణాలు దోహదపడవచ్చని, అవి దీర్ఘకాలిక వ్యాధులు, ఆర్థిక సమస్యలు, కుటుంబ ఆత్మహత్యల చరిత్ర, ఆదాయ నష్టం, వైవాహిక విభజన, ప్రతికూల జీవిత అనుభవాలు, వైకల్యానికి దారితీసే శారీరక అనారోగ్యం మొదలైనవనీ అదనంగా, మద్యపానం, నిరాశ, పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్, భావోద్వేగ ఒత్తిడి వంటి అనేక మానసిక ఆరోగ్య సమస్యలు ఆత్మహత్య ప్రమాదాన్ని పెంచుతాయని అన్నారు.డా.కాటన్ మాట్లాడుతూఈ సంవత్సరం, 2025 ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం యొక్క థీమ్ ఆత్మహత్యపై కథనాన్ని మార్చడం,ఇది సంభాషణను ప్రారంభించండి అనే చర్యకు




పిలుపుతో మూడు సంవత్సరాల థీమ్ (2024-2026) అని,ఈ థీమ్ కళంకాన్ని తగ్గించడం మరియు ఆత్మహత్యలను నివారించడానికి బహిరంగ సంభాషణలను ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడంపై దృష్టి పెడుతుందని అన్నారు.పురుగుమందులు, మందులు, తుపాకీలు మొదలైన వాటికి ప్రాప్యతను పరిమితం చేయడంకౌమారదశలో సామాజిక మరియు భావోద్వేగ సామర్థ్యాన్ని పెంపొందించడం.ఆత్మహత్య చర్యలకు పాల్పడే ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను గుర్తించడం, అంచనా వేయడం, వారిని నిలువరించడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు , ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవస్థానం ప్రతిష్ట పెంచాలి...

**- సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సుధీర్ వెల్లడి**

**- ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణస్వీకారం...**

కాకినాడ, జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)సెప్టెంబర్ 10:-కాకినాడ గాంధీనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ హాజరై ప్రసంగించారు. దేవస్థానం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంకు హాజరైన సుధీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆలయ ప్రతిష్టతను కాపాడుతుందని దాంట్లో పాలకవర్గం అంతా భాగ స్వాములు కావాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికి దేవుని దర్శన భాగ్యం కలిగించాలని కోరారు. ఇది ఒక బాధ్యతగా దేవునికి చేస్తున్న సేవగానే భావించాలని సూచించారు. అనంతరం ఆయన సమక్షంలో పాలకమండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. పాలక



మండలి చైర్మన్గా వాసిరెడ్డి సత్యకుమార్, మండలి సభ్యులుగా ఎన్ సన్నీ కిరణ్, ఎస్ సత్తిబాబు, ఎ సత్యవేణి, ఎన్ సత్యవాణి, ఎం రుక్మిణి, జీ లక్ష్మీనారాయణ, ఎ దుర్గా మణి, పి సిహెచ్ సుబ్బారావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పైడా కృష్ణమోహన్, జొన్నాడ వెంకటరమణ, చప్పిడి వెంకటేశ్వరరావు, కవికొండల భీమశంకర్, కోలాటం సత్య, వీవీ స్వామి దేవస్థానం సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## 92.5 కోట్ల రూపాయలతో ఈస్టర్న్ చాళుక్యాస్ త్రిమందిర్ రివైజ్డ్ డిపిఆర్ ప్రతిపాదనలను ఎమ్మెల్యే నల్లమిల్లికి అందచేసిన టూరిజం అధికారులు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 10 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో 92.5 కోట్ల రూపాయలతో ఈస్టర్న్ చాళుక్యాస్ త్రిమందిర్ రివైజ్డ్ డిపిఆర్ ప్రతిపాదనలనుటూరిజం అధికారులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయం, గోలింగేశ్వర ఆలయం,గొల్ల మామిడాలలో సూర్యనారాయణ స్వామి ఆలయం ఈ మూడింటిని ఈస్టర్న్ చాళుక్యాస్ త్రిమందిర్ అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో డిపిఆర్ తయారు చేయడం జరిగిందని.గత 15 రోజుల క్రితం డిపిఆర్ తయారు చేయడం దానిని స్థానిక అధికారులు,ప్రజానీకంతో చర్చించి దానిలో మార్పులు,చేర్పులు చేయడం జరిగింది.ఆ రోజు దాదాపు 88 కోట్ల రూపాయలతో ఒక డిపిఆర్ తయారు చేయడం జరిగిందని,ఇప్పుడు స్థానికంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్థానిక ప్రజాప్రతినిధులు,అదే విధంగా అధికారులతో వారి సూచన మేరకు మరల ఇవాళ డిపిఆర్ ను రివైజ్ చేసి 92.5 కోట్లకి తయారు చేశారని, ఆ నిధులు మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని



దీనికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి, నిధులు మంజూరుకి కృషి చేస్తున్న ఎంపీ పురందేశ్వరి,కేంద్ర పర్యాటక శాఖ మంత్రి,రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నారని వారందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ డిపిఆర్ ప్రిపరేషన్ చేసిన తాజ్ ప్రాజెక్టు కాంట్రాక్టర్స్ , స్టేట్ టూరిజం అధికారులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# గాయపడ్డ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆరెస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) కూరేళ్ల గ్రామానికి చెందిన గడ్డం రవి మూడు రోజుల క్రితం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో ప్రమాదశస్థ ట్రాక్టర్ పైన నుండి జారీ పడి వారి చేతి ట్రాక్టర్ టైర్ కింద పడటంతో చేతికి గాయం అయ్యి నాగోల్ సాయి మారుతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000 వేల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు.



# భారత ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఘన విజయం సాధించిన సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన చేసిన చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం న్యూస్ అనపర్తి సెప్టెంబర్10 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం :అనపర్తి ఏరియా ఆసుపత్రిలో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఘన విజయం సాధించిన సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి,రోగులందరికీ స్వీట్స్ పంపిణి చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇవాళ భారత ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణ ఎన్డీఏ తరపున అభ్యర్థిగా పోటీచేసి అఖండ మెజారిటీతో విజయం సాధించడం జరిగిందని.ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఎన్డీఏ కూటమిని ఏదో విధంగా ప్రలోభపరచాలని ఎన్డీఏ నైతికతను దెబ్బతీయాలని ప్రయత్నం చేసినప్పటికీ ఎన్డీఏ కూటమి ఎంత ఐక్యతతో ఉండి,ఇవాళ రాధాకృష్ణన్ ని గెలిపించడం జరిగిందని,ముఖ్యంగా రాధాకృష్ణన్ వ్యక్తిత్వం ఒక అత్యుత్తమమైన వ్యక్తిత్వం 16 సంవత్సరాల వయసు నుంచే క్రియాశీలకంగాఉంటూ ఇబ్బందికర పరిస్థితుల్లో అనేక చోట్ల పార్టీని గెలుపు దిశగా తీసుకురావడంలో విశేషమైన కృషి చేసిన వ్యక్తి రాధాకృష్ణన్ అని,ఒక నిబద్ధతతో,నిజాయితీతో భారతీయత ఉట్టిపడేలాగా ప్రతి విషయంలోని తనదైన ముద్ర వేసి వారి జీవన ప్రయాణాన్ని కొనసాగించడం జరిగిందని.ఇటీవల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తరువాత మూడు రాష్ట్రాలకి గవర్నర్ గా పని చేయడం జరిగిందని,ఇప్పుడు ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్ గా ఉన్నారని. వారిని ఎంపిక చేయడం ద్వారా ఒక అత్యుత్తమమైన




సందేశాన్ని భారతదేశానికి పంపించడం జరిగిందని. ఇప్పుడు మరల వారిని ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా ఒక అత్యుత్తమమైన సందేశం ఇవాళ ప్రపంచానికే చాటిన పరిస్థితి ఇవాళ చూస్తున్నామని,అటువంటి మహా మనిషి గెలుపు సందర్భంగా అనపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం తరుపున వారికి శుభాకాంక్షలు తెలుపుతూ,వారి ఎన్నిక నేపథ్యంలో ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో వేడుకలను జరిపి,రోగులందరికీ స్వీట్స్ అందజేయడం జరిగిందని,వారికి కూటమి ప్రభుత్వ తరపున,అనపర్తి నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమ%శీ%లో అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## నర్సంపేట లంబాడి జె ఏ సి నూతన కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఏకగ్రీవం

నర్సంపేట నియోజకవర్గం 10 సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్):నర్సంపేట నియోజకవర్గంలోని డివిజన్ లో లంబాడి జేఏసీ నూతన కమిటీ అధ్యక్షులలు గా డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ ఉదయ్ సింగ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా రాగా ద్వేషాలు లేకుండా మంచి మనసుతో లంబాడి జాతి బిడ్డలకు అన్యాయం జరుగుతున్న విషయాలపై ప్రసంగించే ఈ నర్సంపేట డివిజన్లో ఉండబడినటువంటి లంబాడి సోదరులందరూ మేధావులు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ ఈ యొక్క చేపట్టే ఉద్యమానికి మేము చేయూతనిచ్చి ఉద్యమాన్ని బలపరచాలని అందరం కలిసికట్టుగా పిడుగులు బిగించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదావత్ బాలకిషన్,అజ్మేరా శంకర్ నాయక్, భద్రు నాయక్,బానోతు లక్ష్మణ్, భూక్య వెంకన్న(ఉప్పు తండ-నెక్కొండ),తేజావత్ యాకూబ్,గుగులోత్ బాలు నాయక్,బోడ సమ్ము నాయక్,చందావత్ తిరుపతి నాయక్,బోడ మురళి, గుగులోత్ కిషన్ నాయక్, బాధవత్ రవి,భూక్యా జగన్ నాయక్,తేజావత్ వాసు,తేజవత్ రెడ్డి నాయక్,గుగులోత్ రాజు,



గుగులోత్ బిక్షపతి,సుభాష్, జాటోత్ సోదరులాల్, జాటోత్ బాలు నాయక్, జాటోత్ భీమ్లా నాయక్, సంతోష్ నాయక్,గుగులోత్ సుమన్,అజ్మీర రాము నాయక్,అజ్మీర రమేష్ నాయక్,ఆంగోత్ రమేష్ నాయక్,తిరుపతి నాయక్, లావుడియా తిరుపతి నాయక్,జరుపూల అశోక్ నాయక్,ఆంగోత్ వీర సింగ్ నాయక్,బానోతు వెంకన్న నాయక్,హరి నాయక్,బోడ ఫూల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులతో సమీక్షా, పథకాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలి

**-తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**

వలిగొండ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) మండల పరిషత్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి కోసం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు అధికారులతో పాటు కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేకున్నా వారు సమీక్ష



కార్యక్రమంలో పాల్గొనడాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ తీవ్రంగా ఖండించింది. ఇది ప్రజాస్వామ్య దేశం చట్టాలను అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడం దుర్మార్గమైన చర్య అని, గతంలోనూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలోను, రేషన్ కార్డుల పంపిణీలోను సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోనూ ఎలాంటి అర్హత లేకున్నా కాంగ్రెస్ నాయకులు వీటిని ప్రారంభించడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనర్హులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఉన్నవారికే అధికారులు పంపిణీ కార్యక్రమాలు చేయించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# మన బస్తీ బాట అంటు ప్రజాసమస్యలా పై పోరెత్తిన మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి అండర్ పాస్ బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు, మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే, మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడుతున్నారు పాపిరెడ్డి ప్రజలు, కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు, బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి



పోతున్నారు అని అన్నారు మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్ ని ఎమ్మెల్యే గాంధీని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, స్వామీనాథ్,వెంకటరెడ్డి, చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డం మహేష్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రవి, మజీద్, వెంకటేష్,నర్సింహా, రామదేవి, స్వరూప, శశికల, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి,ఆశ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**- రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల శివాజీ నగర్ లో చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడుతూ..స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం



గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాములు, పర్శ రాములు, ప్రతాప్, భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండ్ ఫ్యాక్టరీ షాపును ఓపెన్ చేసిన ప్రముఖ నాయకులు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ ఫ్యాక్టరీ ని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నీటి సరఫరా బంద్...

గండిపేట్, సెప్టెంబర్ (నిజం చెపుతాం): భోజగుట్ట రిజర్వాయర్ వద్ద మరమ్మత్తుల కారణంగా నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. భోజగుట్ట రిజర్వాయర్ వద్ద ఉన్న 600 మిల్లీమీటర్ బట్టర్ ఫ్లై వాల్వ్ మరమ్మతుల కారణంగా గురువారం 11వ తేదీన నీటి సరఫరా నిలిపివేయబడుతుందని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 10 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. మెహిదీపట్నం, ఆసిఫ్ నగర్, ఓల్డ్ మల్లేపల్లి, విజయనగర్ కాలనీ, టప్పాచ బుత్రా, తదితర ప్రాంతాలలో నీటి సరఫరా కు అంతరాయం ఉంటుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు తెలిపారు.

# గోదావరి వారి విందు మర్యాద..మొదటి బ్రాంచ్ ప్రారంభం..

రిలింగంపల్లి, సెప్టెంబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ గోదావరి వారి విందు మర్యాద మొదటి బ్రాంచ్ మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ లో బుధవారం రోజున ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పీ. ఏ సీ.చైర్మన్ ఆర్కెపూడి గాంధీ, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరి వారి విందు మర్యాద మేనేజర్ డైరెక్టర్ సత్య వరప్రసాద్ ఉండ్రు , విక్రమ్ బొడిగే వారు మాట్లాడుతూ.. తెలంగాణ లోని ఆంధ్ర స్టైల్ రుచులను పరిచయం చేసే గోదావరి పులావ్, ఆంధ్రా బిర్యానీ, చైనీస్ పోర్ 4 ఏ ఎమ్ బిర్యాని లతో బోజన ప్రియులను ఆకర్షించే రుచి కరమైన తెలంగాణలో ఆంధ్ర స్టైల్ రుచులు అందించే మా గోదావరి విందు మర్యాద ను సందర్శించి రుచికరమైన ఆహారంను ఆరగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ తో పాటు ఎర్ర గుడ్ల శ్రీనివాస్ యాదవ్, నూకల ప్రేమ్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు..





# రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ మార్చాలి

**- అయ్యవారిపల్లి చించోడు గ్రామస్తులు ఫరూక్నగర్ తాసిల్దార్ కు పత్రం అందజేత**

షాద్ నగర్ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం)బీ తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ ఫరూక్నగర్ తహసీల్దార్ కు మండల పరిధిలోని చించోడు అయ్యావారిపల్లి గ్రామ స్తులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ క్ మాట్లాడుతూ మరియు రైతులు మాట్లాడుతూ గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి.499. వరకు మరియు 504..689 వరకు తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని, కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్ఫింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు ఎకరాల భూమిని



విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు తమ గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. తమ సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి . వెంకటయ్య. చంద్రకాంత్. రజనీకాంత్. ఎం సత్యం. పి సాయన్న. పూజారి సత్తయ్య మమత. .భీమారం లక్ష్మయ్య. నగేష్. శ్రీధర్ నాయక్. సూర్య నాయక్. భాస్కర్ నాయక్. తదితరులు పనులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లి లో ప్రభుత్వ పాఠశాల వద్ద 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పనులు ప్రారంభించినారు చిన్న చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల , పెద్ద చర్లపల్లి, లక్ష్మి నగర్ కలిపి 80 లక్షలు మంజూరు కావడంతో పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పర్యేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, దప్పు గిరి బాబు, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,, రాజు గౌడ్, భూపాల్ రెడ్డి, ఏళ్ల రెడ్డి ,బాల రాజు, కోటేశ్ రెడ్డి, రెడ్డి నాయక్ ,సురేష్ ,రాము, రవి, వినయ్, లోక్నాథ్, శివ, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రామాంతపూర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 129వ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారుతెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డీ తోఫిక్ సుధాకర్ రెడ్డి రఫిక్,వళ్ళపు శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాష,గరిక సుధాకర్,కంది శ్రవణ్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర, సంధ్య రాణి దానయ్య%అ%కృష్ణ, జిత్తు,మొగిలిలింగం,



సత్యనారాయణ,అరుణ్ సాయి, విజయ్ కుమార్, శీను, భీమేష్, బిక్షపతిగడ్డం లక్ష్మారెడ్డి ఉపేందర్ రెడ్డి, రాజి రెడ్డి, పూస సత్తాన్న,విజయ్, ముత్యాల బాబు, కె స్వామి, జి స్వామి,సందీప్, భాస్కర్,షకీల్, సుధాకర్,సతీష్ గౌడ్, శగ శ్రీధర్, పెంటయ్య రాజ మల్లు, చెంచులు, వెంకటేశ్వరరావు, మల్లేష్,సచిన్,బుల్లెట్ అశోక్, అశోక్, వినేష్,మేంగా శోభ, గాయత్రి,శ్రీలతపాల్గొన్నారు

# నూతన పెట్రోల్ బంక్ ప్రారంబోత్సవం లో పాల్గొన్న తుంగతుర్తి రవి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)పోచారం మున్సిపాలిటీ కాచివాని సింగారం లో నూతనంగా ప్రారంభించిన భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ను యజమాని సందీప్ ఆహ్వానం మేరకు పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన ఇందనం అందజేయాలనీ, వినియోగ దారులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, స్నేహపూర్వకంగా ఉండాలని అలాగే వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అన్నారు. ఈ




కార్యక్రమం లో సత్య నారాయణ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,తిరుమలేష్, నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణా మాఫీ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్షలు పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన రైతాంగం ప్రభుత్వం చేతిలో మోసపోయిన విధానాన్ని ఎండగట్టారు ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1200 మంది రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకట్టినర సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ సరైన విధంగా ఈ సమస్య పరిష్కారానికి పూనుకోకపోవడం భావ్యం కాదు.రైతు సహకార సంఘం అధ్యక్షుడు డైరెక్టర్లు ఇప్పటికీ అనేక సార్లు మంత్రులను కలిసినాము అంటూ కాలయాపన చేయడం తప్పించి రుణమాఫీచేయించలేకపోయారు.మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ సమస్యపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది నేను ఈ రుణమాఫీ అంశంపై ఇప్పటికీ రైతులతో కలిసి ట్రాకర్ల యాత్ర ద్వారా కలెక్టర్ కు సమస్య తీవ్రతను తెలుపడం జరిగింది.రాబోయే రోజుల్లో నిర్వహించే రైతుల దీక్షలలో



ముందుండి నడపాల్సింది రైతు సహకార సంఘం అధ్యక్షుడు డైరెక్టర్లేఎమ్మెల్యేగా ఉన్న మల్లారెడ్డి కనుమరుగైపోయాడు...రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర చేస్తే ఊరుకునేది లేదు

ఈ సమస్య పరిష్కారం కొరకు ఉద్యమ ఉధృతిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు శంకరఅప్ప డైరక్టర్ %శ్రీ

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన కార్పోరేటర్ బన్నాల

**- చాకలి ఐలమ్మ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి, బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) తెలంగాణ సాయుధ పోరాట వీరవాణిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం సాయుధ పోరాటంలో తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) తెలంగాణ అస్తిత్వానికి ప్రతిక తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనమని అన్నారు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కొండల్ రెడ్డి,జగన్, ముద్దం శ్రీనివాస్, అబ్బో బాయ్ , కోలూరి శ్యామ్, సదానంద్, లింగం,రాకేష్, రాజు, ప్రసాద్, కృష్ణ,మల్లేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# కేబుల్ కటింగ్స్ ను తక్షణమే నిలిపివేయాలి

**- తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఏరియల్ కేబుల్ ఆపరేటర్స్**

సోమాజిగూడ, సెప్టెంబర్ 10(నిజం చెప్తాం): హైదరాబాద్ నగరంలో విద్యుత్ శాఖ జరుపుతున్న కేబుల్ కటింగ్స్ ను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఏరియల్ కేబుల్ ఆపరేటర్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సలాం మాట్లాడుతూ... విచక్షణ రహితంగా విద్యుత్ శాఖ కేబుల్ను తొలగించడం వల్ల సాధారణ పౌరులతో పాటు వ్యాపారులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. ఆధునిక యుగంలో ఇంటర్నెట్ సేవలు కీలకమైన నేపథ్యంలో వైద్య సేవలకు సైతం అంతరాయం కలుగుతుందని అన్నారు. కోట్లాది రూపాయల లైసెన్స్ ఫీజులు చెల్లించడంతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్సుచెల్లిస్తున్న కేబుల్ రంగం పట్ల వ్యవహరించే తీరు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. నగరంలోని వందలాదిమంది టెలికం ప్రొవైడర్స్ విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవడంతో పాటు స్తంభాలను వినియోగించినందుకు సైతం రుసుము




చెల్లిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ విద్యుత్ శాఖ అనధికారిక కేబుల్స్ పేరిట అన్నింటిని తొలగించడం సరికాదని అన్నారు. తక్షణమే కేబుల్స్ కటింగ్స్ ను నిలిపివేయడంతో పాటు ఫైబర్ ఇన్ఫ్రాట్రక్చర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

నేరడిగొండ సెప్టెంబర్ 10(నిజం చెపుతాం )భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిఖార్సుగా పోరాడిన వీరనారి ఐలమ్మ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నెరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు అనంతరం విగ్రహ ఆవరణలో రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గారికి రజక సంఘం సభ్యులు సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ గారు ఉద్యమాలతో చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందారని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశైలిగా పెరుపొందరన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ గారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రజక సంఘం సభ్యులు సంఘ అధ్యక్షుడు నేరెళ్ల శేఖర్ సభ్యులు జంగంపల్లి రమేష్ చిర్ర దశరథ్



మెట్పల్లి గంగయ్య జంగంపల్లి శ్రీకాంత్ మర్రిపల్లి శ్రీనివాస్ నిమ్మల భూమన్న సిర్ర అర్జున్ గంగయ్య. గ్రామ పెద్దలు ఎల్ఈడి జీవన్ రెడ్డి పద్మనాభం రెడ్డి బాడాల శ్రీకాంత్ అజయ్ రెడ్డి నల్ల లక్ష్మణ్ ప్రదీప్ విద్యాసాగర్ రెడ్డి శోభన్ రెడ్డి కుర్మ మల్లేష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజకుమార్ రెడ్డి కారోబార్ కమలాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీకి గూడ్ బాయ్ చెప్పిన సిరికొండ యూత్

**-అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులు**

**-బీఆర్ఎస్ పార్టీ ఏ తెలంగాణకు శ్రీరామ రక్ష**

**-అనిల్ జాదవ్ తోనే బోథ్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం**

సిరికొండ సెప్టెంబర్ 10,(నిజం చెబుతాం) సిరికొండ మండలంలోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు బుధవారం అధికార పార్టీకి గూడ్ బాయ్ చెప్పారు. అనంతరం సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, ఎక్బాల్, చందు ఆధ్వర్యంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన యూత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రనికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని బోథ్ నియోజకవర్గం అభివృద్ధి సైతం కేవలం అనిల్ జాదవ్ తోనే




సాధ్యమని గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారితో కొనసాగి అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ ఎలాంటి సమయంలో అయిన కష్టం ఉంటే నియోజకవర్గ అన్నగా మా ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని అందరం కలిసి నారాయణ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

# మళ్ళీ ఆనాటి రోజులు , అవే అవస్థలు

జన్నారం,సెప్టెంబర్ 10,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో యూరియా కొరత కొనసాగుతుంది. రోజులు , నెలలు గడుస్తున్నా అన్నదాతలకు మాత్రం యూరియా అందడం లేదు. కొందరు రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి యూరియా రాగా పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం కార్యాలయం ముందు బారులు తీరారు. కాంగ్రెస్ సర్కార్ చేతకానితనం వల్లనే యూరియా తిప్పలు ఏర్పడుతున్నాయని క్యూలో నిల్చున్న రైతులు,మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జోరు వానలు కురిసినప్పటికి ఎరువుల కోసం పడరానిపాట్లు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి



వెంటనే రైతులకు తగినంత యూరియా అందించాలని రైతులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన యువకులు

**.పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్**

**.అనంతరం రోడ్డు పనులకు భూమి పూజ**

ఇచోడ్ సెప్టెంబర్ 10,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండలం లోని గేర్జాం గ్రామంలో బీజేపీ పార్టీ నుంచి యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికీ మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలో సాధారంగ ఆహ్వానించరు. ముందుగా గ్రామ మహిళలు తిలకం దిద్ది డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కొమరంభీం విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం చేరికల కార్యక్రమన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ నుంచి పార్టీలో చేరిన వారికీ స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలన్నారు. గతంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ హామీలకే తప్ప ఏఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టివ్వలేదని, కానీ ప్రజా ప్రభుత్వం ఈ గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. పది సంవ్వస్సరాల్లో ఒక్కరికి కూడా రేషన్ కార్డు రాలేదని కానీ కాంగ్రెస్ పార్టీ గ్రామంల్లో అందరికి రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు, ఐదు వందలకు గ్యాస్



సిలెండర్, యువతకు ఉద్యోగాలు ఇస్తుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు మంజూరు అయ్యాయని రాబోయే రోజుల్లో వాటిని పూర్తి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా దండారి లకు పది లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు పెర్గోన్నారు. ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలానే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సన్న బియ్యాన్ని అందజేస్తున్నారన్నారు. రేపు ఇంద్రవెల్లి లో ఇంచార్జ్ మినిస్టర్ ఇంద్రవెల్లి లో పలు అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభించానున్నరన్నారు. కార్యక్రమం అనంతరం పొలం బాట రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. సోయం బాపూరావు తో పాటు ఇంచార్జ్ ఆడే గజేందర్, మెహెరాజ్ బాయి, మార్కెట్ కమిటీ చేర్మెన్ కోటేశ్వర్ రావు, ఎస్టీ సెల్ చేర్మెన్ సేద్మకి ఆనంద్ రావు, ముస్తఫా, జాలే జాకు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి కిరణ్,, లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్..

జన్నారం,సెప్టెంబర్ 10,(నిజం చెపుతాం న్యూస్) బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదానికి గురి కాగా,అదే సమయంలో అటుగా వెళ్తున్న భూక్య జాన్సన్ నాయక్ వారిని గమనించి వెంటనే తన కన్వాయ్ లోని కారులో గాయపడిన వ్యక్తిని, మహిళను ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఫోన్ లో వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ఇచ్చోడ సెప్టెంబర్ 10,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని అడేగామ( కే) గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీరామ్ సార్ మాట్లాడుతూ అత్యున్నతమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను గౌరవించడం విద్యార్థుల సంస్కారం అన్నారు.



అలాగే ఈ సమాజంలో విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించడం విద్యార్థుల సమస్కారమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరామ్, రమేష్,ఐకెపి సిసి మల్లయ్య , వివో ఏ బర్కుంట సుభాష్,అంగన్వాడి టీచర్ స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు మంచి భవిష్యత్






**-. ఆయిల్ ఫామ్ మొదటి గెలల కోత సేకరణ కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**- ఆయిల్ ఫామ్ రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్ అందజేయాలి**

తలమడుగు సెప్టెంబర్ 10( నిజం చెపుతాం ప్రతినిది ): ఆయిల్ ఫామ్ సాగుకు మంచి భవిష్యత్ ఉందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు బుధవారం మండలంలోని ఉండం గ్రామంలో జాదవ్ మహేష్ పొలంలో నాటిన ఆయిల్ ఫామ్ కోతకు వచ్చిన సందర్భంగా మొదటి గెలల కోత సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు ఆదిలాబాద్ జిల్లాలోనే మొదట కోతకు వచ్చిన ఉండం గ్రామ రైతు మహేష్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు 38 నెలల తర్వాత ఈ కోత వచ్చిందని ఆయిల్ ఫామ్ పెట్టడానికి ముందుకు వచ్చిన మహేష్ మంచి లాభాలు చేకూరాలని ఆకాంక్షించారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల గురించి ఆలోచించి ఈయొక్క ఆయిల్ ఫామ్ పంట సాగులను ప్రారంభించారని ఆయిల్ ఫామ్ వేస్తున్న రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్ అందజేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు బారస నాయకుడు తోట వెంకటేష్ మెట్టె కిరణ్ కుమార్ అభిరామ్ రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేకల రవికాంత్ పల్లవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...

లోకేశ్వర, సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలం లోని బామ్ని కె ప్రాథమిక పాఠశాలలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ యూత్ లీడర్ బర్దిపురం సుధాకర్ తన సతీమణి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులు,పెన్సిల్ లు పంచడం జరిగింది. జన్మదిన వేడుకలు అంటూ దుబార ఖర్చులు చేస్తున్న ఈ రోజుల్లో దుబార ఖర్చులకు వెళ్లకుండా విద్యార్థులకు నోటుబుక్స్ పంచడంపై గ్రామస్తులు ఆ దంపతులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణి

తలమడుగు సెప్టెంబర్ 10( నిజం చెపుతాం ప్రతినిధి ): సమాజం యొక్క అభివృద్ధి పాఠశాల నుండే ప్రారంభం అవుతుంది అని అందువల్ల ప్రతి విద్యార్థి చదువుకోవాలని కాడే స్వామి అన్నారు బుధవారం తలమడుగు మండలం లోని పల్సీ బి గ్రామం పాఠశాల లోని విద్యార్థులకు బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర తలమడుగు స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్ లను ముఖ్య అతిథిలు బారస పార్టీ మండల యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి బ్యాంకు మేనేజర్ ప్రతిమ తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు చదువు ద్వారానే మనిషి ఏదయినా సాధించగలడు అని ప్రభుత్వ పాఠశాల లో చదివే పిల్లలకు మన వంతు ప్రోత్సహించెందుకు బ్యాగులు పంపిణి చెయ్యడం జరిగింది అని కాడే స్వామి తెలిపారు ఈ సందర్భంగా పిడుగు అభిరామ్ రెడ్డి మాట్లాడుతూ కాడే స్వామి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్ లు బుక్ లు పెన్నులు పంపిణీ చేయడం చాలా




అభినందనీయం అన్నారు ఎందుకంటే దేశ భవిష్యత్తు తరగతి లో ఉన్నదని ఈనాటి బాలలే రేపటి బావి భారత పౌరులు అనే సిద్ధాంతం నమ్మిన వ్యక్తి అని తెలిపారు విద్యార్థులు టీచర్ లు చెప్పినట్టు మంచిగా చదువుకొని మీ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చదువును ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కాడే స్వామి నీ పలువురు అభినందించారు ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం రవీందర్ నేతుల గంగన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ధీరవనీత చాకలి ఐలమ్మ

తలమడుగు సెప్టెంబర్ 10( నిజం చెపుతాం ప్రతినిధి): భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిఖార్సుగా పోరాడిన వీరనారి ఐలమ్మ వర్ధంతి నీ స్థానిక మండల కేంద్రం లో రజక సంఘం ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు నిర్వహించారు ముందుగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు చిట్యాల ఐలమ్మ ఉద్యమాలతో చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందారని తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశైలిగా పెరుపొందరన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చంటి లింగన్న స్వామి ఆశన్న భూమన్న విజయ్



లింగన్న దత్తు శివన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఇచ్చోడ సెప్టెంబర్ 10,(నిజం చెపుతాం) నావయువ కెరటం ఏనుగు నరసింహ రెడ్డీ (20) మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి ఇచ్చోడ కు కారులో వస్తుండగా నిజామాబాద్ జిల్లా జాతీయ రహదారి ఇందల్వాయి అన్నారం వద్ద రోడ్డు పక్కన నిలిపిన



కంటైనర్ లారీని ఢీకొనీ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఇచ్చోడలో విషాదం ఛాయలు అలుముకున్నాయి. ఇచ్చోడ లోని సాయంత్రం అశ్రు నయానాల తో అంత పేరు నిర్వహించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

లోకేశ్వరం, సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం ) ఈ భూమి నాది...పండించిన పంట నాది.. తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంటను, ఈ భూమిని మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటలుగా మార్చుకొని దొరల గుండెల్లో అగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని సాకలి ఐలమ్మ. తెలంగాణ



రైతాంగ పోరాటంలో వీరవనితగా నిలిచింది. భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా లోకేశ్వరం మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి మండల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్, కపిల్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్న రావు,మండల అధ్యక్షుడు బొడ్కె సాయన్న రామచంద్ర రావు తదితరులు ఉన్నారు.

# లోకేశ్వరం మండలంలో భారీ వర్షం

లోకేశ్వరం, సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసింది. గత వారం రోజులుగా ఎండలు కొడుతున్న సమయంలో ఈ వర్షంతో పంటలకు మేలు జరుగుతుందని రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో వచ్చే నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షం పడుతున్న సమయంలో లోతట్టు ప్రాంతాలలో వెళ్లకూడదని, పాత ఇళ్లలో ఉండకూడదని,



కరెంట్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం

నేరడిగొండ సెప్టెంబర్ 10(నిజం చెపుతాం) ఈరోజు బోథ్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సమావేశం చైర్మన్ బొడ్డు గంగారేడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ పలు అభివృద్ధి పనుల గురించి నిర్ణయం తీసుకోవడం జరిగింది ఇట్టి సమావేశం లో మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి. వైస్ చైర్మన్ ఆడే వసంత్.పాలకవర్గ సభ్యులు సెక్రటరీ పలువురు పాల్గొన్నారు



# ఋషి పంచమి వేడుకలకు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం )ప్రతీ ఏటా బజార్ హత్నూర్ మండలంలోని మంజిరాం తాండ గ్రామంలో మధుర సమాజ్ వార్ నిర్వహించే ఋషి పంచమి వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్యావ్ సింగ్ మహరాజ్ ని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఋషి పంచమి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ధర్యావ్ సింగ్ మహరాజ్ సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం మధుర సాంప్రదాయపు పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి వెంట మధుర సమాజ్ నాయకులు నానక్ సింగ్, ప్రతాప్ సింగ్, కైలాష్ సింగ్, చందర్ సింగ్, సరిచంద్, మంగల్ సింగ్, గులాబ్ సింగ్, మెర్బాన్, బాదల్ సింగ్, ఉత్తమ్ సింగ్, మెర్సింగ్ గార్లతో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్...

తల్లాడ సెప్టెంబర్ 10 (నిజం చెప్తాను) ఈరోజు మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేల్లూరి చిన్న ఏసు ఉపాధి హామీ పనుల పట్ల సెక్రెటరీ శ్యామల ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ మరియు సూర్య కన్య మరియు ఉపాధి హామీ పనులు కూలీలతో మాట్లాడటం జరిగినది యొక్క ముఖ్య అంశం పనుల పట్ల టయానికి పంపించటం బాక్స్ టెన్ టు పలుగు పారా మరియు వాటర్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది అదేవిధంగా వారం వారం డబ్బులు వస్తున్నాయా మరియు ఉపాధి హామీ పనులు పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలి అదేవిధంగా చట్టాల పట్ల కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పటం జరిగినది హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ



స్టేట్ అధ్యక్షులు

# విద్యార్థినికి భాగం ఫౌండేషన్ ఆర్థిక సాయం

బోనకల్ : సెప్టెంబర్ 10 నిజం చెపుతాం చదువుల్లో రాణిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో భాగం సేవా ఫౌండేషన్ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సిహెచ్ పూజిత కి బుధవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. తల్లిదండ్రులు లేని పూజిత అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ, ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూనే క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో పట్టుదలతో ఉన్నతమైన చదువులతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత, అంకితభావంతో చదివితే లక్ష్యాలను సాధించడం కష్టమేమీ



కాదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెంది చదువులపై మక్కువ చూపే విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు

# రహదారులను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి..





**- రైతులకు సరిపడ.. యూరియా అందించాలి.. .**
**బిఆర్ ఎ. స్. కన్వీనర్.. దొడ్డి..**

చర్ల సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) ములుగు జిల్లా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు వంచమైన రహదారుల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని. రైతులకు యూరియా సరిపడా అందించాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంగళవారం గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపెన గూడెం వరకు మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు. ధ్వంచమైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని రైతులకు సరిపడా ఏరియా సరఫరా చేయాలని నినాదాలు చేశార అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేసారు. వీరికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ డి అజీజ్. ఎస్.కె సాదిక్ డివిజన్ యూత్ నాయకుడు అనిల్ పోలూరి సుజాత బుద్ధ రాజు తెల్లం లక్ష్మీనారాయణ సూర్యనారాయణ రాజు బుల్లేబ్బాయి యూత్ అధ్యక్షుడు సతీష్. బిసి సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు. ఎసి సెల్ అధ్యక్షుడు రాము కుక్కడపు సాయి సంతపూరి సతీష్ చందు మామిడి రాజు మైపా ఎడ్లరామదాసు కొమరయ్య అలవాల కృష్ణ సుధాకర్ కొంగూరి సోమరాజు సాంబ అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# ది గాడ్ థెరిస్సా మహిళా మండలి ఇల్లందు ఎన్నికలలో ఘనవిజయం

**- విజయము సాధించిన సోదరీమణులు**
**1. సాగబోయిన నర్సమ్మలి2. విశ్వపతిరాణిలి3. వజ్జా భవాని**

భద్రాచలం సెప్టెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇల్లందులో జరిగిన ఎలక్షన్స్ లో ముగ్గురు మహిళలు నిలబడి ఘనవిజయం సాధించడం జరిగింది.ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యులు సభ్యత్వ నమోదు పూర్తిచేసి, ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది.చెడుపై మంచి సాధించిన విజయంగా ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గెలిచిన సందర్భంగా మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారుచెడుపై మంచి సాధించిన విజయంగా ఇల్లందుకు చెందిన కమ్యూనిటీ సోదరీమణులు హర్షం వ్యక్తం చేశారు.మూడు చోట్ల విజయం సాధించడం చాలా ఆనందంగా ఉన్నదని ది గాడ్ థెరిస్సా





మహిళా మండలి అధ్యక్షురాలు ఖతిజవేగం తెలియజేశారు.ఎన్నో కుట్రలను ఛేదించి, ఎన్నో కుతంత్రాలను తిప్పి కొట్టి కమ్యూనిటీ కోసం నిస్వార్థంగా సేవ చేసి విమర్శలను తిప్పుకొట్టి విజయం సాధించడం చాలా ఆనందంగా ఉన్నదని ఖతిజా బేగం హర్షం వ్యక్తం చేశారు.

# భద్రాద్రి పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా కరెడ్ల నాగేశ్వరరావు, మహమ్మద్ ఖలీల్, కోశాధికారిగా బత్తుల రమాదేవి ఏకగ్రీవ ఎన్నిక.**
**- అధ్యక్షులుగా ఎం బి నర్సారెడ్డి.**

భద్రాచలం సెప్టెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో పూల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వారందరూ కలిసి భద్రాద్రి, పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.బుధవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పూల వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గమును 13 మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కరెడ్ల నాగేశ్వరరావు కార్యదర్శిగా మహమ్మద్ ఖలీల్ కోశాధికారిగా భత్తుల రమాదేవి ఎన్నిక కాగా సలహాదారులుగా బత్తుల రంగారావు, సాయిబాబు గోరంట్ల కామేశ్వరరావు అన్నం నాంచారయ్య అన్నం వెంకటేశ్వరరావు లతోపాటు సభ్యులుగా పొదిలి ఝాన్సీ అన్నం సత్యనారాయణ పొదిలి కస్తూరి గంగాధరి కృష్ణ మువ్వా దమయంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా సిఐటియు నాయకులు ఎం బాల నర్సారెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎం.బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పూలు అమ్ముకొని జీవిస్తున్న వారందరూ ఐక్యంగా సంఘం ఏర్పాటు చేసుకొని ముందుకు నడవడం శుభ సూచకమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన కమిటీ పూల వ్యాపారస్తుల సమస్యలపై నిరంతరం కృషి చేయాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో కార్మికులు చిరు వ్యాపారులు పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. పూల వర్తక సంఘం (సిఐటియు అనుబంధం) కు నూతనంగా ఎన్నికైన







కార్యవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు నాయకులు గడ్డం స్వామి పూలవర్తక సంఘం వ్యాపారస్తులు నిమ్మగడ్డ రాజా, లంక శివ, సైదులు, భత్తుల ఆంజనేయులు, అలివేలు, గోరంట్ల సూర్యనారాయణ, అన్నెం నాగమణి, అనంతలక్ష్మి, భద్రాచలం, బసవరాజు, వెంకటరమణ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి మహిళా లోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మ..

**- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీత లక్ష్మి..**
**- ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ**

భద్రాచలం సెప్టెంబర్ 10 (నిజం చెపుతాంన్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట పటిమ నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి అన్నారు. చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకులుఎన్.లీలావతి,సక్కుబాయి లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో డి సీతాలక్ష్మి మాట్లాడుతూ నాడు దొరల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ వీరోచితంగా పోరాడిందని అన్నారు. నాడు కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. చిట్యాల



ఐలమ్మ పండించిన పంటను దొరలు దోచుకుంటుంటే కమ్యూనిస్టుల నాయకత్వాన చిట్యాల ఐలమ్మ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను కాపాడుకున్నదని గుర్తు చేశారు.నేటి మహిళాలోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మని ఆమె స్ఫూర్తితో మహిళా సమస్యలపై హక్కులపై చట్టాల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, పూర్ణిమ దేవి, ఏజే గౌతమి, ఐద్వా పట్టణ ఆఫీస్ బేరర్స్ జి రాధా, సక్కుబాయి, గడ్డం నాగలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు గణపతమ్మ, డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం సెప్టెంబర్ 10(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలంసాయిబాబాగుడి,దగ్గర చాకలి ఎస్సై సాధన సమితి రాష్ట్ర మా అధ్యక్షులు లక్ష్మీ, పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీను ఆధ్వర్యంలో మన తెలంగాణ తల్లి వీర నారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చాకలి కులస్తులు ఎస్సీ రిజర్వేషన్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి అలానే భద్రాచలం నడిబొడ్డున వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- రజక కుటుంబాల ఐక్యవేదిక సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో రజక కుటుంబాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివాసి మహిళా ఉద్యమకారిణి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ %-%చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అని, రైతాంగ హక్కుల కోసం, సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు అని గుర్తుచేశారు. సమాజంలో అణగారిన వర్గాలపై ఉన్న వివక్షను తొలగించడానికి ఐలమ్మ చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. యువత ఐలమ్మ స్ఫూర్తిని అవలంబించి సమాజ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక రజక సంఘ యువత, మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై ఐలమ్మకు నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం ఐక్యవేదిక సభ్యులు సామాజిక ఐక్యత కోసం పాటుపడతామని, చాకలి ఐలమ్మ ఆలోచనల ఆధారంగా సమాజాన్ని ముందుకు తీసుకెళ్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక కుటుంబాల ఐక్యవేదిక సభ్యులు పున్నం ఉమామహేశ్వరరావు, అక్కినపల్లి సత్యనారాయణ, తనకం ముజాకర్, దుగ్గి బ్రహ్మ తేజ, దాసరి వెంకన్న, ఐయితరాజు సాయి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, వడ్లరపు వీరయ్య, పగిండ్ల రమేష్, పగిండ్ల సతీష్, పగిండ్ల యాకయ్య, ఐతరాజు హరి, బొమ్మరాజు దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నిర్లక్ష్యం రైతాంగానికి విపత్తు

**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- కాళేశ్వరం నిర్లక్ష్యంపై రేగా కాంతారావు తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని తీవ్రంగా విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ,కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల రక్తం, చెమట, వనరులతో నిర్మించిన చరిత్రాత్మక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలు పచ్చని పొలాలుగా మారాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ మరమ్మతుల పనులు వాయిదా వేస్తోంది. రైతు బిడ్డల భవిష్యత్తుతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. వెంటనే ప్రాజెక్టు మరమ్మతుల పనులను ప్రారంభించకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది" అని హెచ్చరించారు.రేగా కాంతారావు మాట్లాడుతూ,"ప్రజల సంక్షేమం కోసం, వ్యవసాయం అభివృద్ధి కోసం నిర్మించిన ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్లక్ష్యం వలన చెదిరిపోకుండా చూసుకోవడం ప్రభుత్వ ధర్మం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన మానుకొని ప్రాజెక్టు పనులను తక్షణం పునఃప్రారంభించాలి. లేకుంటే ప్రజా ఆందోళనలు తప్పవు" అని రేగా కాంతారావుపేర్కొన్నారు.అలాగే, ప్రాజెక్టు మరమ్మతులపై పారదర్శకత పాటించి, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కాంట్రాక్టర్ల లబ్ధి కోసం కాకుండా రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

**కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి అండగా**

**- లేబర్ ఇన్సూరెన్స్ పెంపును స్వాగతించిన భవన నిర్మాణ కార్మిక సంఘం**

**- యూనియన్ అధ్యక్షుడు తనుగుల శ్రీను**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 10:(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున పాలాభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల భవన నిర్మాణ కార్మికుల కోసం అమలు చేస్తున్న లేబర్ ఇన్సూరెన్స్ సొమ్మును గణనీయంగా పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.యూనియన్ అధ్యక్షుడు తనుగుల శ్రీను మాట్లాడుతూ %-% "భవన నిర్మాణ కార్మికులు రోడ్లపై, భవనాలపై, చెమటోడ్చి పనిచేస్తూ సమాజానికి పునాది వేస్తారు. కానీ ఇంతకాలం వారి కష్టం తగిన గుర్తింపు పొందలేదు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పెంపుతో కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించింది. ఇది ప్రతి కార్మికుడు ఆనందించదగ్గ విషయం. ఇలాంటి సంక్షేమ చర్యలతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ కార్మిక వర్గాల మిత్రపక్షంగా నిలుస్తోంది" అని అన్నారు.అలాగే ఆయన, "కార్మికులు తమ హక్కుల కోసం, సంక్షేమం కోసం సంఘటితమై పోరాడాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో కార్మిక వర్గాల కోసం ఇంకా మరిన్ని ప్రయోజనకరమైన నిర్ణయాలు వెలువడతాయన్న నమ్మకం ఉంది" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మాట్లాడుతూ %-% ఈ లేబర్ ఇన్సూరెన్స్ పెంపుతో అనేకమంది కుటుంబాలకు రక్షణ లభించనుందని, ఆర్థిక సమస్యల మధ్య ఇది కార్మిక వర్గానికి ఊరటనిచ్చే నిర్ణయమని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేశారు. పట్టణం అంతా కార్మికుల నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై కొరడా



బోనకల్ సెప్టెంబర్ 10 నిజం చెపుతాం బోనకల్ మండలం కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలపై రెవిన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలను సాగిస్తున్న ట్రాక్టర్లను రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి కార్యాలయ సిబ్బందితో కలిసి మట్టి తోలుతున్న ట్రాక్టర్ లను పట్టుకొని సరైనా అనుమతులు చూపించాలి అని అడగగా వారి దగ్గర లేకపోవడం తో ట్రాక్టర్లను తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మద్దెల రమాదేవి మాట్లాడుతూ. చెరువుల నుంచి బావుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వాసవి క్లబ్ -వాసవి వనితా క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో నేత్రదానం కార్యక్రమం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు గెల్లి అప్పారావు స్వర్గస్థులైనారు నేత్రదానం చేసినారు వారి కుమారుడు హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ రవి %d% అర్చన ఈ కార్యక్రమంలో హాజరైన వారు డైమండ్ నేత్ర నిధి డాక్టర్ రమేష్ మిర్యాలగూడ నుండి వచ్చి నేత్రదానం తీసుకున్నారు వాసవి క్లబ్ అధ్యక్షుడు కరలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు (కొండలు) కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు %d% ఉప్పల రామ్ నరేష్ ఊరే వెంకయ్య ఒరుగంటి నాగేశ్వరరావు కాలంగి చిన నరసరావు గజ్జి ప్రభాకర్ పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గె ల్లి రంగారావు విద్యాసాగర్ బోనాల సాగర్ మట్టపల్లి వెంకటనారాయణ కొత్త శ్రీనివాసరావు కనుమర్లపూడి మురళి మట్టపల్లి శ్రీమన్నారాయణ బూరుగు శ్రీనివాసరావు పెండ్యాల నాని ఆత్తులూరి నరసింహారావు తన్నీరు మల్లికార్జున రావు నూనె యాదగిరి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గురుకుల మైనారిటీ స్కూల్లోపోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం






హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ డీఎస్పీ మాట్లాడుతూప్రతి ఒక్కరికీ మంచి ఆశయం, లక్ష్యం ఉండాలి.ప్రావీణ్యం ఉన్న అంశం పై సాధన చేయాలి.సమస్యలను, వత్తిడి అధిగమిస్తే విజయం సాధిస్తారుబాలికలు అన్ని అంశాల్లో రాణించాలి.తల్లిదండ్రుల కష్టం చాలా విలువైనది.శ్రీధర్ రెడ్డి, డీఎస్పీకోదాడ డివిజన్పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా హుజుర్నగర్ పట్టణం నందు తెలంగాణ మైనారిటీ గర్ల్స్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళల, విద్యార్థినిలు, బాలికల రక్షణ చట్టాలు గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం నందు కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీదర్ రెడ్డి, సీఐచరమంధ రాజు, ఎస్సైమోహన్ బాబు పాల్గొని మాట్లాడారు. జిల్లా పోలీస్ కళాబృందం పాల్గొని సామాజక అంశాలు, షి టీమ్స్, మంచి అలవాట్ల గురించి పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలో మనం ఎందుకు ఉన్నాము అనేది గుర్తుంచుకోవాలి, చదువు చాలా విలువైనది ప్రపంచంలో చదువుతోనే విజ్ఞానం వెలుగొందుతుంది అన్నారు. మనకు విజ్ఞానాన్ని, తెలివిని పాఠశాల నేర్పిస్తుంది అనిడి.ఎస్.పిఅన్నారు. బాగా చదివి ప్రయోజకులు కావాలి, సదుపాయాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అవకాశాలు లేని రోజుల్లో మంచి విజయాలు సాదించిన గొప్పవాళ్ళు అన్నారు అలాంటి వారి విజయగధాలను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు, సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయి వాటి నిర్మూలనకు చదువు మార్గం అన్నారు. ప్రావీణ్యం ఉన్న అంశంలో కృషి చేయాలి, ఆటలు ఆడాలి, శారీరకంగా దృఢంగా ఉండాలి అని కోరారు. భేటీ బచావో – భేటీ పడావో నినాదంతో బాలికల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి, బాలికలను ఎదగనివ్వాలి అని %ఋ% గారు అన్నారు. బాల్య వివాహాలు చేయవద్దు అని కోరారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకు ఒత్తిడికి లోనై, ఆకర్షణలకు లోనై బంగారు జీవితాన్ని భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు ఆత్మహత్య లాంటివి చేసుకోవద్దు అని కోరారు. చెడు అలవాట్లకు లోను కావద్దు మంచి పుస్తకాలను మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలి, కష్టపడి చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఏ రకంగా నైనా వేధింపులు జరుగుతున్న తెలిసినవాళ్లు బంధువులు ఎవరైనా చెడు బుద్ధితో శరీరాన్ని తాకుతున్నట్లు గ్రహించిన వెంటనే తల్లిదండ్రులకు లేదా గురువులకు తెలియజేయాలి, ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా ఉన్నాయని వీటిపై విద్యార్థులు ఫ్రంట్ వారియర్స్ లాగా పనిచేసే పెద్దలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వాటికి ప్రభావితం కావొద్దు అని ఇంటర్నెట్ నుంచి జ్ఞాన సముపార్జనకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా బేగం శైలజ కళ్యాణి దివ్య నర్సినా శ్రీదేవి టీచర్లు మరియు రేష్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభ్యున్నతి కొరకు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ



పాలక వీడు సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ పేద ప్రజల అభ్యున్నత కొరకు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ తెలుగుదేశం పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య బిఆర్ఎస్ నాయకులు పెరుమాళ్ళ నరేష్ కుమార్ జీలకర్ర రామస్వామి అవిరేండ్ల నాగేందర్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను మాట్లాడుతూ..... బడుగు బలహీన వర్గాలను అత్యంత దయనీయంగా చూస్తున్న ఆ రోజుల్లో భూస్వామి వేలాది ఎకరాలు పేద ప్రజల భూములు ఆక్రమించిన విసునూరు రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పేద ప్రజలను కూడగట్టి భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా మహోత్తర పోరాటం సాగించి చరిత్రలో నిలిచిపోయిన చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆమె అడుగుజాడల్లో నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా రైతాంగ వ్యవసాయ కార్మికుల యువజన వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ అంటేనే చైతన్యమని అలాంటి చైతన్యం కలిగిన యువకులు మౌనంగా ఉండడం సరికాదని చైతన్య వంతమైన యువత ఉద్యమాల బాట పట్టాలని వారి కోరారు

**హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)**



హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో తెలంగాణ వీరనారి ఉద్యమవే ఊపిరిగా పేదల అభ్యుద్ది ఎట్టిచాకిరి విముక్తిని పార్లరోల భూమికోసం భుక్తి కోసం పోరాడిన దీశాలి మన జాతి ఆణిముత్యం చాకలి ఐలమ్మ 40 వర్ధంతిని ఈరోజు రజక సంఘం అధ్యక్షులు నేర్నకంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి మాజీ ఎంపీటీసీ మూడెం గోపిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి కుందూరు చిన్న కోటిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ పెద్దారపు చిన్న శంకర్ రేగళ్ళ శ్రీను ఉల్లిందల వెంకటేశ్వర్లు తాళ్లూరు శ్రీను గవాస్కర్ వెంకటేశ్వర్లు వెంకట్ నారాయణ బిక్షం రాజా మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలోని మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**- :పల్లె వెంకటరెడ్డి**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ సి పి ఐ (ఎం)పట్టణ కార్యదర్శి...పట్టణంలో నెలకొన్న ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. వారం రోజులుగా పట్నంలో మలుగు సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.అనంతరం బుధవారం కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి సమస్యలు మెమోరం అందించారు.ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్నంలో ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీలో మున్సిపాలిటీ స్థలం అపరిశుభ్రతతో బురదమయంగా ఉందన్నారు.వెంటనే దానిని బాగు చేసి పల్లె ప్రకృతి వనంగా తీర్చిదిద్దాలన్నారు.పట్నంలో అనేక వార్డులలో మురుగు కాల్వలులేక వర్షం వస్తే నడి చేందుకు వీలు లేకుండా,ఇండ్లలోకి మీరు చేరుతుందన్నారు.14 వ వార్డులో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు.ట్యాంక్ బండ్ గా మారుస్తామన్న ఊర చెరువు నిండా ఊరి మురికి నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. సబ్ జైల్ నుండి వెలువడే మురుగు నీరుతో ఆప్రాంత ప్రజలు దుర్గంధం తట్టుకోలేక ఇండ్ల నుండి బయటకు రాలేక పోతున్నారని,మురుగు నీటిని సరాసరి పైపుల ద్వారా సరాసరి మెయిన్ డ్రైనేజ్ లోకి వదలాలని సూచించారు.అనేక వార్డులలో వీధిలైట్లు వెలగక్పోవడంతో రాత్రి వేళలో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వెలగని వీధిలైట్లు మొత్తం వేయాలని కోరారు.గ్రంథాలయం పక్కన సిసి రోడ్డును నిర్మించాలన్నారు.స్పందించిన కమిషనర్ తనపరిధిలో ఉన్న సమస్యలను ఆయా వార్డులకు వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నం వీరమల్లు,నకినబోయిన శంభయ్య, రేపాకుల వీరస్వామి,శీలం సాంబయ్య,శీలం వెంకన్న చింతకాయల పర్వతాలు, చింతకాయల మల్లయ్య,మీసాల వీరబాబు,ముసిని శంభయ్య,పంగా వెంకటి,దుగ్గి వేణు,ఇంటి తిరపయ్య,ఇందిరాల నరేష్, వట్టికూటి నాగేశ్వరరావు,నకినబోయిన శంకర్,పంగా కృష్ణ,చింతకాయల నాగరాజు,చింతకాయల అలివేలు,గోవిందు,వెంకన్న,తురక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ –ట్యాంకు బండి పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి... –ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన దీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ, ఆమె పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని పట్టణ రజక సంఘం లాండ్రీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇందిరాల నరసింహారావు, ఇందిరాల రాంబాబు,అలవాల ఉపేందర్ అన్నారు.బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐలమ్మ స్ఫూర్తిని త్యాగాన్ని



మరిచారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్,అంజి,శ్రీనివాస్,నరసింహారావు, పిచ్చయ్య, నరసింహ రావు,సైదులు,కోటయ్య,బ్రహ్మం, సాయిబాబా, తిరపయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**- సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్**

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కొంగు నడుము చుట్టి కొడవల చేతబట్టి దొరల గుండెల్లో బడ బాగ్నిలా రగిలిన తెలంగాణ రైతన్న విప్లవాగ్ని చాకలి ఐలమ్మ బీతన ఇంట్లో వేట్టి చాకిరీకి రాకుండా వ్యవసాయ చేస్తుందా అని దొర దేశముఖ రామచంద్ర రెడ్డి ఐలమ్మ మీదికి కోపంతో తన అనుచరులు పంపించి తన పంటను కొల్లగొట్టాలని చూశారు అప్పుడు ఐలమ్మ కమ్యూనిస్టులు సహాయంతో వారిని తరిమికొట్టారు ఇది తెలంగాణ సాయుధ పోరాటనికీ నందిగా మారింది ఎందరోకో ప్రేరణగా నిలిచి ఉద్యమం



ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసింది నీ బాంచన్ ధర కాళ్ళు మొక్కుతా అన్న బలహీనుల చేత బంది కట్టించిన చాకలి ఐలమ్మ 1985లో మరణించారు ఇట్టి కార్యక్రమాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు చందాల భిక్షం సిద్ధల వెంకటయ్య చీపురు తిరపయ్య అన్నపనేని మాధవరావు రాములు వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు సైదులు వీరయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# తడి చెత్త -పొడి చెత్త పై మహిళ కు అవగాహన కార్యక్రమం.

**- మున్సిపల్ ఆర్వోజీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 10/నిజం చెపుతాం న్యూస్:100 వ రోజు ప్రోగ్రాం లో భాగంగా 10.09.2025 బుధవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 02,09వ వార్డులలో తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి, దోమల వ్యాప్తి చెందకుండా ఇండ్లలో మరియు వీధులలో డ్రైనేజ్ వెంబడి స్ప్రేయింగ్ చేయడం జరిగినది మరియు ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 02,09వ వార్డులలో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సి ఐ. జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 02,09వ వార్డులలో నల్లా



కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్వో తెలుసుకోండిజీ.శ్రీనివాస రావు , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘ బంధం సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారు.

# కస్తూర్బా స్కూల్లో పోలీస్ ప్రజా పోలీస్ కార్యక్రమం

నాగారం సెప్టెంబర్ 10. నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా, ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పోలీసులు వర్ధమానుకోట గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు బాలికలకు రక్షణ చట్టాలు, మహిళా భద్రత, ఉన్నత లక్ష్యాలను సాధించడం, వత్తిడి అధిగమించడం, ఆత్మహత్యల దోరణి వీడడం మొదలగు అంశాల గురించి అవగాహన బుధవారం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం నందు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, స్థానిక %వా×% ఐలయ్య, జిల్లా షీ టీమ్స్ మహిళా %వా×% నీలిమ హాజరైయ్యారు. బాలికలతో మాట్లాడి వారిలో మనొధైర్యాన్ని నింపారు.మంచి అలవాట్ల పట్ల అవగాహన కల్పించారు. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత మానసిక ధైర్యం చాలా విలువైనవి %జ×% అన్నారు. వేధింపులపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డయల్ 100 పిర్యాదు చేయాలని కోరారు. బాలికల మహిళల రక్షణలో నిరంతరంగా పని చేస్తున్నాము. ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దు అని కోరారు. దృష్టి మరలకుండా దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు కృషి చేయాలి క్రమశిక్షణతో చదువుకోవాలి అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను



సాధించడానికి ముందుకుసాగాలి, ఉన్నతన స్థానం సాధించాలి అన్నారు. ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టా లాంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటిని పరిచయస్తులో, అపరిచితులో మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడతారని తెలిపారు. మహిళలు బాలికల రక్షణలో జిల్లా షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని ఎవరైనా వేధింపులకు పాల్పడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని చీటింగ్ ఎస్ఐ నీలిమ తెలిపారు ఫిర్యాదు చేయడానికి 8712686056 కి ఫిర్యాదు చేయాలని

# విప్లవ నారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 10/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలోబుధవారం తెలంగాణ సాయుధ పోరాట విప్లవనారి చాకలి ఐలమ్మకు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను బీసీ జేఏసీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ నేరేడుచర్ల గ్రంధాలయం మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ మరియు పిల్లలమర్రి పుల్లారావు మాట్లాడుతూ..... భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన అసమాన పోరాటాలు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని విసునూరు రామచంద్రారెడ్డి, చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు సంఘం ఇచ్చిన పిలుపును అందుకొని చేసిన పోరాట ఫలితంగా కౌలు రైతాంగానికి ఎంతో లాభం చేకూరిందని ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర సాయిధ పోరాట యోధులదని



కానీ నేడు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గమనంలో ఉంచుకోవాలని నేడు యూరియా సరఫరా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తప్పించుకుని తిరుగుతుందని యూరియా సరఫరా చేయటం చేతకాని వారికి కేంద్రంలో అధికారులు ఉండడం అవసరమా అని వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యల్లబోయిన సింహాద్రి, కొదమగుండ్ల నగేష్ఇంజమూరి వెంకటయ్య, అవిరేండ్ల నాగేందర్అ,మరారపు పున్నయ్య,బత్తిని శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున,జిలకర రామస్వామి,వల్లం కొండ హరిబాబు,పిల్లుట్ల వెంకన్న, పరికె భరత్, ఏసు మల్ల సతీష్, జంపాల వెంకన్న, పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలి

నాగారం సెప్టెంబర్ 10. నిజం చెపుతాం నాగారం మండలంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూ%శీ% ఇల్లు పంపిణీ చేయాలని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు దరఖాస్తు పెట్టుకున్న వారికి అందించాలని,యూరియా కొరతను నివారించి,రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కోట గోపి మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూడి



వెంకటేశ్వర్లు,కండి బిక్షం దేవరకొండ వెంకన్న జరిగే పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మండల కార్యాలయాలు నాగారం బంగ్లాలో నిర్మించాలి

నాగారం సెప్టెంబర్ 10. నిజం చెపుతాం నాగారం మండల కార్యాలయాలు నాగారం బంగ్లా గ్రామ పంచాయతీలో నిర్మించాలని, బుధవారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు గంట మహేందర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన నాగారం మండలంలో అధికారులు కార్యాలయల కోసం స్థల పరిశీలన చేస్తున్న విషయం పై మాట్లాడతూ కొత్తగా నిర్మించబోయే కార్యాలయాలను మండల



ఉండే విధంగా సమీకృత కార్యాలయాలను నాగారం బంగ్లా వద్ద నిర్మించినట్లయితే చుట్టుపక్కల ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు కార్యాలయాలకు రావడానికి ఎలాంటి ఇబ్బందులు వుండవు అన్నారు. అదే విదంగా స్థల పరిశీలన చేస్తున్నటువంటి అధికారులకు విజ్ఞప్తి చేస్తూ నాగారం బంగ్లా వద్ద గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ స్థల పరిశీలన చేసి వీలైతే అక్కడే ఆఫీసులో నిర్మించే విధంగా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. చుట్టుపక్క గ్రామాల ప్రజల అభిప్రాయాలను పరిగణలో తీసుకొని ఆఫీసులను నిర్మించే విధంగా చొరవ తీసుకోవాలని తుంగతుర్తి

కేంద్రంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు అందరికీ అందుబాటులో శాసనసభ్యులు మందుల సామేల్ కి విజ్ఞప్తి చేశారు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 10 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం బుధవారం బూరుగడ్డ మాసారం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేసినారు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి రైతు వేదిక నుండి స్మశాన వాటిక వరకు డొంక రోడ్డు గుంటలు కంప చెట్లు ఎక్కువగా ఉన్నాయి దారి వెంట వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ప్రభుత్వ స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఇటీవల కురిసిన వర్షాలకు మామూలుగా గ్రామంలో డ్రైనేజీ లెవల్ లేక నీరు వచ్చి ఇండ్లులోకి నీళ్లు వచ్చినప్పుడు ఇళ్లల్లో ఉండలేకపోతున్నారని ప్రజలకు ఇందిరమ్మ ఇల్లులు కోసం ఎదురుచూస్తున్నారు ఇల్లు లేక పట్టాలు కట్టుకుని జీవిస్తున్నారు వర్షం వస్తే తల దాచుకోవడానికి గుడిసె సక్రమంగా లేదని అన్నారు ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మండ్లు ఇవ్వాలని ప్రభుత్వంని డిమాండ్ చేసినారు వృద్ధాప్యం వికలాంగులు వితంతు



పెన్షన్లు వెంటనే ఇవ్వాలని అన్నారు గ్రామంలో వీధి కుక్కలు బాగా ఉన్నాయని పిల్లల్ని పెద్దల్ని కరుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు వాటితో పాటు కోతులకు భయపడి వృద్ధులు పిల్లలపై దాడి చేస్తున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఈ కార్యక్రమంలో మండల సభ్యులు మేగడ రాములు ఆవులు సైదులు చందాల భిక్షం నరసింహారావు సోమయ్య శ్రీను పుల్లయ్య లక్ష్మయ్య సైదమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి...

**- పారేపల్లి శేఖర్ రావు.**

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 10/నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటవారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని ఫత్తేపురం గ్రామంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఒక చారిత్రాత్మక ఘట్టమని, మొదట వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం క్రమేపీ భూమికోసం భుక్తి కోసం పోరాటంగా జరిగిందన్నారు. ఈ పోరాటంలో సుమారు 4000 మంది కమ్యూనిస్టులు అమరులైనారని, మన ప్రాంతంలోని దాసారం, కల్లూరు, పెంచికల్ దిన్న,పత్తేపురం, మేడారం గ్రామాల నుండి అనేకమంది కార్యకర్తలు ఎలాంటి స్వార్థం లేకుండా సాయుధ పోరాటంలో



పాల్గొన్నారు. ఆనాటి పోరాటంలో పాల్గొని వారు చేసిన త్యాగాలను స్మరించుటకై ఈనెల 11 నుండి 20 వరకు జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈనెల 17న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సంస్మరణ సభకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బృందా కారత్ హాజరవుతారని సభకు అన్ని వర్గాల ప్రజలు మేధావులు, ఉపాధ్యాయులు కార్మికులు, కర్షకులు కమ్యూనిస్టులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శీను,మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, మామిడి నాగ సైదులు, కట్ల మధుబాబు, అలవాల శ్రీధర్, బుడిగ ధనుంజయ, మచ్చ సోమయ్య ,ఆరే వెంకటయ్య పర్సనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరమార్శించిన డా.గాదరి కిషోర్ కుమార్

నాగారం సెప్టెంబర్ 10. నిజం చెపుతాం నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాగయ్య,ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫణిగిరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎర్ర నరేష్ తండ్రి ఎర్ర ఎల్లయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం గ్రామ బీఆర్ఎస్ నాయకులు బట్టు నాగేష్ ఇటీవల మరణించడంతో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినడా.గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో



మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాలు ఉత్పతుల పై యువతులకు, మహిళలకు శిక్షణ

గరిడేపల్లి సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో చిరుధాన్యాల ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాన్ని యన్. సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రారంభించారు. బుధవారం రోజు జరిగిన ఈ శిక్షణ కేవీకే ఇంచార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేట్ డి. నరేష్ మహిళలను, యువతులను ఉద్దేశించి చిరుధాన్యాల వలన కలిగే లాభాలు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం యన్ సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటి పోషక విలువలు, వాటితో వివిద రకాల విలువాదారిత ఉత్పత్తులు అయిన బిస్కెట్స్, కేక్, లడ్డు, మురుకులు మొదలైన వాటి తయారీ విధానాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు



ఎ. కిరణ్, సీ.హెచ్. నరేష్, డి. ఆదర్శ్ , పి. అక్షిత్ మరియు గరిడేపల్లి, సూర్యాపేటకు చెందిన 42 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు.

# పి. వీరబాబు కు ఘనంగా సన్మానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 10/నిజం చెపుతాం న్యూస్: పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత నేరేడుచర్ల పాఠశాల సీనియర్ సహాయోపాధ్యాయుడిగా విశిష్ట సేవలందించి ఇటీవల ప్రధానోపాధ్యాయపదోన్నతులలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువు ప్రధానోపాధ్యాయులుగా వెళ్లిన పిడమర్తి వీరబాబు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆత్మీయవీడ్కోలు పలికారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నాగమణి జానయ్య అఫ్రూన్ భానుమతి, ఎన్వి ,వెంకట్




రెడ్డి, బికోజి రామ్మూర్తి బాలు నగేష్ వినోద్ లాల్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# రజక సంఘం అధ్వర్యంలో సిపిఎం ఆఫీసులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

గార్ల, సెప్టెంబర్ 10 నిజం న్యూస్: - తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ని, రజక సంఘం అధ్వర్యంలో స్థానిక సిపిఎం ఆఫీస్ అయిన మంగపతిరావు భవనం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో రజక సంఘ%శీ% నాయకులు ఎడవెల్లి ఉపేందర్, పూలమాల వేసి జోహార్లు అర్పించారు. చాకలి ఐలమ్మ గురించి ఎడవల్లి ఉపేందర్ ప్రసంగించారు. అలాగే రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి సత్యం, రాసూరి నరేష్,నాయకులు కొండపల్లి శంకర్, కొండపల్లి సంపత్, కొండపల్లి శ్రీను, జిల్లా నాగరాజు, అక్కినపల్లి కృష్ణ, యడపల్లి ఉపేందర్,శ్రీను, నాగలక్ష్మి తదితరులు సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం



సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కూడా వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# 8 సంవత్సరాల నుంచి పిల్లలకు అన్నం పెడుతున్న సిబ్బందికి న్యాయం చేయాలి అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

**- జిల్లా కలెక్టర్,డీఈఓ స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలి,నేషనల్ హ్యూమన్ రైట్స్ డిమాండ్**

తొర్రూరు సెప్టెంబర్ 10(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలోనీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వంట పనిచేస్తున్న పింగళి పుష్పలత, పిల్లి అనిత లు హాస్టల్ ప్రారంభించినప్పటి (2017) నుండి వీరు అతి తక్కువ వేతనంతో ఎంతో శ్రమ పడుతూ విధులను నిర్వర్తిస్తున్నారు.ప్రస్తుతం హాస్టల్ లో స్పెషల్ ఆఫీసర్ శైలజ,విజయ్ కుమారి జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి పనిచేస్తున్న సిబ్బందిని పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారూ ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితులు ఈ రోజు మహబూబాద్ జిల్లాలోని హ్యూమన్ రైట్స్ ఆఫీసును సంప్రదించారు.ఇట్టి విషయంపై స్పందించిన మానవ హక్కుల న్యాయ సేవ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, వెంటనే నోటిఫికేషన్ నిలుపుదల చేసి వారిని ఆదుకొని రెగ్యులరైజేషన్ చేయాలని జిల్లా అధికారులను రాష్ట్ర అధికారులను డిమాండ్ చేశారు.పని చేస్తున్న అధికారి మరియు ఉన్నతాధికారులు స్పెషల్ ఆఫీసర్ శైలజ,




విజయ్ కుమారి, కొందరు కలిసి వారిపై తప్పుడు ఆరోపణలు సృష్టించి తాత్కాలిక విధులను నిర్వహించేలా చేశారు.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పైన తెలిపిన వారిని రెగ్యులర్ చేయాలని మానవ హక్కుల మానవ హక్కుల సంఘం మహబూబాబాద్ జిల్లా తరపు నుండి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం లాలయ్య, మహబూబాద్ జిల్లా కమిటీ సభ్యులు బండమీది సంపత్, గాదే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాల నిర్మాణాలకు భూమి పూజా:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 10, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, బద్దనపల్లి గ్రామాలలో నూతన అంగన్ వాడి కేంద్రాలకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి భవనాలు ఒక్కటిగా సుమారు 12 లక్షల రూ"వ్యయంతో మంజూరి కాబడిందిఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల నరసింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, డైరెక్టర్లు బాలు,పరుశురాం, అంగన్వాడీ సూపర్ వైసర్ సుష్మిత, మండల ఏ ఈ మహేష్, మండల విద్యాధికారి రాజు, నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్, కళ్లెం మధు, ఎగుర్ల ప్రశాంత్, గుగ్గిళ్ళ అభి,



ప్రశాంత్, మల్లేష్, ఎల్లయ్య, గ్రామ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నాఫ్కాబ్ చేర్మెన్ కొండూరి రవీందర్ రావు

తంగళ్లపల్లి, సెప్టెంబర్10, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్ పూర్ మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా మృతి చెందినందున వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి కుటుంబానికి అండగా ఉంటామని కొండూరు రవీందర్ రావు వారికి భరోసా



కల్పించినారు. వారి వెంట సిరిసిల్ల ఫాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, వైస్ చేర్మెన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, మాజీ చైర్మన్ ఉమా రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, సీనియర్ నాయకులు పడిగల రాజు, సిఈఓ బుర్ర నరేష్ సుధాకర్ రెడ్డి, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలి

ఇల్లంతకుంట సెప్టెంబర్ 10( నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి భూస్వామ్య పెద్దందారి పటేల్ పట్వారి వ్యవస్థ పై ఐలమ్మ రాజీలేని పోరాటం చేశారని ఆయన అన్నారు ఐలమ్మ తను తీసుకున్న కౌలు భూమిలో పంటను పెత్తందారులు దోచుకుపోవడానికి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులందరినీ ఏకం చుట్టుపక్కల గ్రామాలో ప్రజలను చైతన్య వంతులను చేసి పెత్తందారుల ఆగడాలపై రాజీలేని పోరాటం చేశారని నాడు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొందరు నేడు హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ నేటి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిర్మాణంలో ముస్లింలు కూడా పాల్గొన్నారు అని అందులో ప్రముఖులు మాగ్దు మొహిద్దిన్ మన ప్రాంతంలో బద్దం ఎల్లారెడ్డి సింగిరెడ్డి భూపతి రెడ్డి అమృత లాల్ శుక్ల తదితరులు నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారని అన్నారు



ఇప్పటికైనా యువత నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తితో ముందుకు పోవాలని తప్పుడు ప్రచారాలు నమ్మకూడదని నాటి అమరుల పోరాటా చరిత్ర తెలుసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు శనిరం కొమురయ్య గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొడిసేల జితేందర్ గౌడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్కనకయ్య వెంకటి పరుశురాం బాలయ్య బాలు చందు సాయి మల్లయ్య చంద్రయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ పట్టణంలో పిడుగుపాటు

**- ఇంటిపై పిడుగు పడటంతో ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం**

వేములవాడ,సెప్టెంబర్ 10,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌లో అకస్మాత్తుగా చిన్నపాటి వర్షం తో పిడుగుపాటు చోటుచేసుకుంది. ఆకస్మికంగా పిడుగు ఒక వ్యక్తి ఇంటిపై పడటంతో ఇంట్లో ఉన్న టెలివిజన్, ఫ్రిజ్, ఫ్యాన్స్ వంటి ఎలక్ట్రానిక్



వస్తువులు దెబ్బతిన్నాయి.ఇంటి పైభాగంలోని గోడకు పిడుగు తగలడంతో కొంత భాగం కూలిపోయింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే, ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం ఊరట కలిగించింది.వర్షాకాలంలో పిడుగుపాట్లు ఎక్కువగా సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన

**- అవగాహన కల్పిస్తున్న గణశ్రీ సాయి హాస్పిటల్ సిబ్బంది**

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 10(నిజం చెపుతాం)మండల కేంద్రంలోని వై బి ఆర్ ఫంక్షన్ హాల్ లో నారపల్లి లోని గణ శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్



వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జి ఎస్ ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రఘురాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ ఫివర్స్,దగ్గు,జలుబు , టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ ఎస్ హాస్పిటల్ డైరెక్టర్లు సూర్య వంశీ మధు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , జిల్లా నాయకులు అంబటి రాజయ్య , మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్ , గుర్రం మల్లేష్ , జి ఎస్ ఎస్ హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఫణి కుమార్ , జి ఎస్ ఎస్ మార్కెటింగ్ పి ఆర్ ఓ లు నవీన్ , రవి , గోపి , శివ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అశోక్ , శ్రీనివాస్ , అంజిరెడ్డి , దేవదాస్ , లక్ష్మణ్ , అత్రి , శ్రీనివాస్ , ప్రసాద్ , నాగరాజు , శ్రీనివాస్ , రాజ్ కుమార్ , ఎల్లారెడ్డి , మధు , రాజు , మచ్చగిరి , చందు , శ్యామ్ బాబు , శ్రావణ్ కుమార్ , ఉపేందర్ , నరేష్ , మధు , తదితరులు పాల్గొన్నారు .

# మండల ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన అధికారులు

ఆలేరు సెప్టెంబర్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధ్యాయ పురస్కార సమావేశం ఏర్పాటు జరిగింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని,విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉ



పాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్ర ద ా నో పా ద ్యా య ు ల ు వేణుగోపాల్,వెంకటయ్య,ఉపాధ్యాయ సంఘ నాయకులు గడసంతుల మధ ు న ా ద న్,జోనఫ్,వెంకటేష్ యాదవ్,స్వామి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,ఉ ఎ ా ద . ా య య ు ల ు రాధిక,చైతన్య,తిరుపతి,శ్రీనివాస్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వ సాధారణ సమావేశం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 10 :- క్షేత్రస్థాయిలో ప్రజా అవసరాలపై గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు. బుధవారం కాకినాడ జెడ్పీ సమావేశ మందిరంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు, ఆయా సంఘాల చైర్మన్ ల అధ్యక్షతన జరిగాయి. ఈ స్థాయి సంఘాల సమావేశానికి శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అమలౌతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని ఆయా అంశాల స్థాయి సంఘాలు సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులకు సూచనలు చేసాయి. తొలుత రామచంద్రపురం మండలం జెడ్పీటీసీ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు గత ఆగస్టు నెలలో అకాల మరణానికి చింతిస్తూ సభ అంతా నిమిషం పాటు మౌనం పాటించింది. అనంతరం అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు ..జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా వయోజన విద్య శాఖ డీడీ పోశయ్యలతో కలిసి గౌరవ సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు చేతులు మీదుగా అక్షరాంధ్ర వయోజన విద్య పుస్తకాలను ఆవిష్కరించారు.ఏడవ స్థాయి సంఘం చర్చలో భాగంగా ఇరిగేషన్ కాలువలు చేపట్టిన పనులు పూడిక తీత, కొత్తగా ప్రతిపాదించిన అంశాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఇరిగేషన్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు గౌరవ సభ్యులకు వివరించారు. ప్రస్తుత ఖరీఫ్, రానున్న రబీ సీజనులకు కాలువలు ద్వారా నీరు సక్రమంగా పంట పొలాలకు అందేలా చూడడంతోపాటు అకాల వర్షాల వల్ల పంట పొలాలు ముంపుకు గురి కాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని గౌరవ సభ్యులు అధికారులను కోరారు. నాలుగవ స్థాయి సంఘం విద్యా వైద్య




ఆరోగ్యశాఖకు సంబంధించి సీజనల్ వ్యాధుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అర్బన్ రూరల్ హెల్త్ మిషన్ కింద అవసరమైన చోట పీహెచ్సీ, యూపీహెచ్సీ అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వైద్య అధికారులు పారామెడికల్ సిబ్బందిని నియమించాలని వివిధ మండలాల సభ్యులు అధికారులను కోరారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి వారం శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేస్తున్నామని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. సంక్షేమ శాఖల చర్చలో వివిధ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సక్రమమైన వసతులు కల్పించాలని కోరారు. స్థాయి సంఘాలు చర్చించి సూచించిన అంశాలన్నిటిపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అధికారులు సత్వర చర్యలు చేపట్టి, రానున్న సర్వసభ్య సమావేశంలో పూర్తి స్థాయి సన్నద్ధతతో సభలో వాటిని వివరించాలని జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు కోరారు.సమావేశంలో జెడ్పీ సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్ గోపాల్, జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.